ప్రజాశక్తి గుంటూరు

ఆదివారం
జనవరి - 7
2018
16 పేజీలు





- ప్రభుత్వాలపై ప్రజల్లో భ్రమలు తొలగాయి
- హామీల అమలులో బిజెపి, టిడిపి విఫలం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.కృష్ణయ్య
- సిపిఎం 23వ జిల్లా మహాసభలు ప్రారంభం

ప్రజాతంత్ర, వామపక్ష పార్టీలతో

ప్రత్యామ్నాయం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలను విస్మరించిన నేపథ్యంలో టిడిపి, బిజెపిపై ప్రజల్లో భ్రమలు తొలిగాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.కృష్ణయ్య పేర్కొన్నారు. గుంటూరులోని గడ్డిపాటి కోటేశ్వరరావు కల్యాణ మండపం (సింహాద్రి శివారెడ్డి నగర్)లో రెండ్రోజులపాటు నిర్వహించే సిపిఎం జిల్లా 23వ మహాసభల ఉత్సాహపూరిత వాతావరణంలో 6లో

విజయం కోసం జీవితాంతం పోరాడాలి



15 లో

విజ్ఞాన్ మహోత్సవ్-2018 ముగింపు సభలో కరణం మల్లేశ్వరి

పాలేకర్ వ్యాఖ్యలతో

ఇరకాటంలో ప్రభుత్వం

10 లో

కిడ్నీ రాకెట్‌లో

కొత్త ట్విస్ట్

చిగురుపాటి శివనాగేశ్వరరావుపై అనుమానాలు

ప్రజాశక్తి - గుంటూరు సిటీ ప్రతినిధి

నరసరావుపేట కిడ్నీ రాకెట్ వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. చిగురుపాటి శివనాగేశ్వరరావు పాత్రపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సిసి కెమెరా ఫుటేజీలతో కొత్త విషయాలె వెలుగు చూస్తున్నాయి. కిడ్నీ రాకెట్‌పై వేదాంత హాస్పిటల్ ఎమ్‌డి చింతా రామకృష్ణ మరోసారి స్పందించి పలు అంశాలు చెప్పారు. చిగురుపాటి శివనాగేశ్వరరావు, అతని సోదరుడు గిరీష్, వీరి బంధువైన అజయ్, అతని డ్రైవరైన రవి చుట్టూ వ్యవహారం నడుస్తోందనే వాదనలు వస్తున్నాయి. వీరు వేదాంత హాస్పటల్‌కు రావూరి రవి పేరుతో వెంకటేశ్వరనాయక్ అనే కిడ్నీ 6లో

అంతర్‌జిల్లా ట్రాన్స్‌ఫారాల దొంగలు అరెస్టు

రూ.9 లక్షల రాగి స్వాధీనం 3 లో

ప్రజారక్షణే పోలీస్ ధ్యేయం

బండ్లమోటులో మీతో-మీ ఎస్‌పి











క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన్ గంజి

నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - మంగళగిరి

సేవారత్న మునగపాటి హనుమంతరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు ముద్రించిన 2018 క్యాలెండర్‌ను 16వ వార్డులో శనివారం నిర్వహించిన జన్మభూమిలో మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మునగపాటి మారుతిరావు, మునగపాటి ప్రసన్న వెంకటేశ్వరరావు, మునగపాటి పూర్ణచంద్రరావు, 16వ వార్డు కౌన్సిలర్ గోలి నాగ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మంగళగిరి సొసైటీ పాలకవర్గంగా ఎన్నికైన సభ్యులు

మంగళగిరి చేనేత సొసైటీ అధ్యక్షులుగా దామర్ల

ప్రజాశక్తి - మంగళగిరి

వీవర్స్ కాలనీలోని ది మంగళగిరి చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయ సంఘం అధ్యక్షులుగా దామర్ల మోహన్, ఉపాధ్యక్షులుగా జెవి.కోటేశ్వరరావు ఎన్నికైనట్లుగా ఎన్నికల అధికారి పి.వెంకటరావు శనివారం తెలిపారు. సభ్యులుగా జివి.నారాయణ, గోలి పద్మనాగేశ్వరరావు, చిన్నం వరదేశ్వరరావు, తిరువీధుల భవన్నారాయణ, దామర్ల రాధాకృష్ణ, ఏలే నాగేంద్రం, సోమల సరోజిని ఎన్నికయ్యారు. పాలకవర్గంతో అధికారి ప్రమాణస్వీకారం చేయించారు.

దేశ సంస్కృతి, సంప్రదాయలకు నిలువుటద్దం లక్షబొమ్మల కొలువు

ప్రజాశక్తి-తెనాలి

దేశ సంస్కృతికిని ప్రతిబించేలా లక్ష బొమ్మల కొలువు ప్రదర్శనకు స్థానిక చెంచుపేటలోని పద్మావతి కళ్యాణ మండపం ముస్తాబవుతోంది. ఏర్పాట్లను ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారిత్రాత్మక, పౌరాణిక, ఇతిహాస చరిత్రలను కళ్లకు కట్టినట్లుగా లక్ష బొమ్మల కొలువు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ నెల 11 నుండి ఆరు రోజుల పాటు ఈ ప్రదర్శన కొనసాగుతుందని తెలిపారు. మట్టి, తోలు, కొయ్య, గాజు, లోహం, వెదురు, కొమ్ము, పింగాణి, కాగితం తదితర పదార్థాలతో తయారు చేసిన బొమ్మలను ఈ ప్రదర్శనలో ఉంచనున్నట్లు చెప్పారు. నేటి తరానికి దేశ సంస్కృతి, సంప్రదాయాలు చాటిచెప్పేందుకు ఇటువంటి ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయన్నారు. నిర్వాహకులు ఎవి కళ్యాణ్‌చక్రవర్తి మాట్లాడుతూ దేశం నలుమూలల నుండి బొమ్మలు సేకరణకు చాలా సమయం పట్టిందన్నారు. కార్యక్రమంలో బి.రాజశ్రీ, కె.ఇందిర, కె.వసుందర, పి.విజయలక్ష్మి, ఆదిలక్ష్మి, జె.రేణుక, సత్యనారాయణ, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



డూ..డూ.. ఆటమొదలు

ప్రజాశక్తి-పొన్నూరు

తలకి ఎర్రని రుమాలు, చేతిలో సన్నాయి. ముంజేతులకు కడియాలు, చెవులకు కమ్మలు, నుదుట నామాలు, తెల్లని అంగి, దానిమీదనల్లని కోటు, కింద పంచె... విలక్షణతను చాటుకునే గంగిరెద్దులవాళ్ళు కళాకారులుగా, మన సాంప్రదాయాలను భావితరాలకు అందించే అంబాసిడర్లుగా దర్శనమిచ్చేవారు. వారివెంట ఉండే సహాయకులూ డోలు-సన్నాయితో అచ్చ తెలుగుదనాన్ని పంచేందుకు గ్రామ సీమల్లో అడుగుపెట్టేవారు. తామేకాదు, తమతోపాటు గంగిరెద్దులనూ ప్రత్యేకంగా అలంకరించేవారు.. ఇదంతా దశాబ్దాల కిందటి మాట. నేడు ఆ పరిస్థితి లేదు. మాసిన దుస్తులు, బక్కచిక్కిన గంగిరెద్దులతో యాచన చేయాల్సిన దుస్థితి నెలకొంది. గంగిరెద్దును ఆడించటానికి వచ్చిన వ్యక్తులతో 'ప్రజాశక్తి' మాటలు కలిపితే, అతగాడు ఇది వాస్తవమేనన్న రీతిలో పేలవమైన నవ్వు నవ్వాడు. ప్రస్తుతం తమని హాస్యగాళ్లగా చూసి వినోదిస్తున్నారని ఆవేదన చెందాడు. తనలో గూడుకట్టుకున్న బాధను పంచుకునేవారు లేరని వాపోయాడు. అతని కన్నీళ్లు తుడవలేకపోయినా అతని మనసులోని వ్యథను వినిదామా..

గంగిరెద్దులవాళ్ళు సన్నాయి, డోలు వాయిస్తూ, వాటిని ఆడిస్తూ, గుండెలమీద ఎక్కించుకుని సాహసాలు చేస్తుంటారు. గంగిరెద్దు నోట్లో తలపెట్టి ప్రాణాలను పణంగా పెడతారు. ఎన్ని విద్యలు ప్రదర్శించినా గతంలో మాదిరీ దానం అందట్లేదని చెప్పుకొస్తున్నారు. పైగా తమకు లేగదూడలను, ఎద్దులను దానంగా ఇచ్చేవారే కరువయ్యారని వాపోతున్నారు. తిరుపతి వెంకన్నను, వేములవాడ రాజారాజేశ్వరుని.. ఊరూరా పొగడటమే గాని ఆయా దేవస్థానాల నుంచి తమకు అందుతున్న సహాయం రానురాను కుచించుకు పోతోందని చెబుతున్నారు. ఇక సింహచలం దేవస్థానంలోనూ వేలంవేసే ఎద్దులను తాము కొనుగోలు చేయాలేతప్ప గతంలో మాదిరీ ఉచితంగా పొందలేకపోతున్నామని చెప్పుకొచ్చారు. ముకుతాడు వేసి రంగంలోకి దించే బసవయ్యను సన్నాయిపాటకు, సూత్రధారి మాటకు లయబద్ధంగా అడుగులు కదిపించాలన్నా, పౌరాణిక పాత్రల మహత్యాన్ని,



డోలూ సన్నాయితో గంగిరెద్దు

చమత్కారాన్ని రక్తికట్టించాలంటే వాటికి శిక్షణ ఇప్పిస్తామని చెప్పారు. 'అప్పోసొప్పోచేసి డబ్బుకూడబెట్టి ఎద్దునో, లేగదూడనో కొనుగోలుచేసి చిత్తూరు జిల్లాలో శిక్షణ ఇప్పిస్తాం. ఏడాది పాటు శిక్షణ ఇచ్చే ఆ గురువుకు మేము భత్యంతోపాటు వెయ్యి నూటపదహార్లు సమర్పించుకుంటాం. చివరి రెండు నెలలు ఆ శిక్షణని ఇంట మేమూ పనిచేయాలి. ఇంతకష్టపడి గంగిరెద్దుకు శిక్షణ ఇప్పించి, ఆ తర్వాత అలంకరించి ఆటాడించినా, వెనకేసుకుంది ఏమీలేదు..' అని వాపోయాడు సాంబయ్య. గంగిరెద్దు చనిపోయాక శాస్త్రోక్తంగా ఖననం చేస్తారట.

ఇక గంగిరెద్దుల వారి కులకట్టడి ప్రకారం ఒకరికి కేటాయించిన గ్రామంలోకి మరొకరు గంగిరెద్దుల్ని ఆడించి యాచించ కూడదనేది నియమం. ఈ నిబంధనను ఖాతరు చేయకుండా ఒకే వంశంలోనివారు మిరాశీ గ్రామాలు, ఊళ్లలో గంగిరెద్దులను ఆడించి యాచిస్తే వెలివేస్తారట! అంతేకాదు, తామూ కనిపించని విపక్షకు గురవుతున్నామని వాపోతున్నారు. ఇప్పటికీ ఊరిచివరి బతుకులేనని గుర్తు చేస్తున్నారు. సంక్రాంతి సీజన్‌లో కనిపించేవీరు మిగతా రోజుల్లో ఎలా ఉంటారు? ఏం ఏస్తారు? అంటే.. గ్రామానికి దూరంగా ఊరిచివర్న ఉంటామని చెప్పారు. ఇప్పటికీ జంగుపిల్లులు, ముంగిసలు, ఉడుములు, ఉడతలు, కప్పలు, చేపలు.. వంటివాటిని పట్టి వండుకుని తింటున్న వారూ ఉన్నారట!. వేటకు వెళ్లే సమయంలో వలలు, బోనులు, కుక్కలు వెంట ఉండాల్సిందే. మగవాళ్ల గంగిరెద్దులు ఆడించటం, వేటచేయటం వృత్తిగా పెట్టుకుంటే, మహిళలు ప్లాస్టిక్ సామాన్లు, పూసలు, బొట్టుబిళ్లలు వంటివి అమ్ముకునే చిరువ్యాపాలు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు.

ఆ రోజులు ఇప్పుడు రావులేండీ...



గంగిరెద్దు కొమ్ముల చివర్ల ఇత్తడి తొడుగులు తొడిగేవాళ్లం. నొసట తోలు కుచ్చులుకట్టి పసుపు-కుంకుమతో అలంక రించేవాళ్లం. మూపురంపై భాగంలో ఎర్రని గుడ్డతో గోపురం అమర్చి కాళ్లకు గజ్జెలు, మూపురం మొదలు తోక వరకు రంగురంగుల దుస్తులతో కుట్టిన అందమైన బొంతతో సుందరంగా ముస్తాబు చేసేవాళ్ళం. వయ్యారాలోలికే మా బసవయ్యను చూడ్డానికి జనం పోటీపడేవాళ్లు. ఈ రోజులు ఇప్పుడు రావులేండీ.. మమ్మల్ని కళాకారులుగా కాకుండా యాచకుల్లా చూస్తున్నారు..

యు.రామయ్య.

పాతరోజుల్లో కష్టాల్లోనూ సుఖముంది



గతంలో గంగిరెద్దులవారు ఏ గ్రామం వెళ్లినా అక్కడి ఊరి పెద్దనో, సర్పంచ్‌నో కలిసి కుటుంబ వివరాలు నమోదు చేయించుకోవాలి. ఏ గ్రామం నుంచి వచ్చింది. ప్రస్తుతం చేరుకున్న గ్రామంలో ఎన్ని రోజులు ఉంటారు, తిరిగి ఏ గ్రామానికి వెళతారు, తమవద్ద ఉన్న పశుసంపద, బంగారం ఉంటే వాటి వివరాలు, విలువ.. సర్వం తెలియజేయాలి. సంక్రాంతి ముగిసేసరికల్లా ధాన్యం దండిగా వచ్చేది. ఇప్పుడు ధాన్యం కాదుకదా, మా రావుడి మీద పాత బట్టలు వేసేవాళ్లు కరువయ్యారు!

ఎం.సాంబయ్య.

యుటిఎఫ్ సీనియర్ నాయులు వడ్లమాను మృతి

ప్రజాశక్తి-తెనాలి



ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత, సిపిఎం సీనియర్ నాయకులు వడ్లమాను వెంకటేశ్వర్లు (86) శనివారం మృతి చెందారు. కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. స్థానిక రైల్వేస్టేషన్ వద్ద ఆయన నివాసంలో భౌతికకాయాన్ని సిపిఎం డివిజన్ కార్యదర్శి ములకా శివసాంబిరెడ్డి, యుటిఎఫ్ నాయకులు, పలువురు ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. ప్రజల కోసం, ఉపాధ్యాయుల కోసం అహర్నిశలు కృషి చేశారని శివసాంబిరెడ్డి పేర్కొన్నారు. సుదీర్ఘకాలం సిపిఎం కార్యకర్తగా ఉంటూ ప్రజాతంత్ర ఉద్యమాలకు బాసటగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. కవిగా, ఫ్యామిలీ కౌన్సిల్ సభ్యులుగా ఉంటూ అనేక మంది భార్యా, భర్తలను కలిపిన మహనీయుడు అన్నారు. ఎలక్ట్రికల్ వినియోగదారుల ఫోరం నాయకులుగా ఆయన సేవలు ఎనలేనివన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు వైవల్ నారాయణ, యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, ఐక్య ఉపాధ్యాయ ప్రధాన సంపదకులు టి.మల్లేశ్వరరావు, ప్రచురణ కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ, జిల్లా నాయకులు ఎండి గయాసుదౌలా, పట్టణ గౌరవ అధ్యక్షులు షేక్ అహ్మద్‌హుస్సేన్, దేవిద్‌రాజ్, డి.సందీప్ తదితరులు ఉపాధ్యాయ ఉద్యమానికి ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. రైస్‌మిల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి.మోహనరావు, సిఐటియు పట్టణ అధ్యక్షులు జి.వెంకటసుబ్బయ్య, పలువురు ప్రజా సంఘాల నాయకులు, యుటిఎఫ్ నాయకులు నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న నాయకులు, వడ్లమాను వెంకటేశ్వర్లు (ఫైల్ ఇన్‌సెట్)

అటల్ టింకరింగ్ మిషన్‌కు అరవింద

ప్రజాశక్తి - తాడేపల్లి

నీతి ఆయోగ్ అమలు చేస్తున్న అటల్ టింకరింగ్ మిషన్‌కు కుంచనపల్లి అరవింద హైస్కూల్ ఎన్నికైందని అరవింద ఎడ్యుకేషనల్ సొసైటీ కరస్పాండెంట్ బి.ఇంద్రాణి శనివారం తెలిపారు. పాఠశాల విద్యార్థుల్లో వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడానికి అటల్ టింకరింగ్ మిషన్ 2వ రౌండ్‌లో దేశవ్యాప్తంగా 1500 పాఠశాలలు ఎంపికయ్యాయని రాష్ట్రంలో 131 పాఠశాలలు లబ్ధిపొందుతున్నాయని తెలిపారు. గుంటూరు జిల్లాలో 7 పాఠశాలలు ఎన్నిక కాగా అందులో అరవింద హైస్కూల్ ఉందని, విద్యార్థుల్లో దాగి ఉన్న నాయకత్వ లక్షణాలు వినూత్న ఆలోచనలను వెలికితీసి వాటికి మరింత పదును పెట్టేందుకువీలుగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



అంతర్‌జిల్లా ట్రాన్స్‌ఫార్మర్ల దొంగలు అరెస్ట్

రూ.9 లక్షల రాగి స్వాధీనం

ప్రజాశక్తి- వినుకొండ/దుర్గి

ప్రకాశం, గుంటూరు జిల్లాలో 125 విద్యుత్ ట్రాన్స్‌ఫారాలనను దొంగిలించిన కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా రూరల్ ఎస్పీ సిహెచ్ వెంకట అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు బండ్లమోట్లులో వివరాలను ఆయన శనివారం వెల్లడించారు. సత్తెనపల్లికి చెందిన వనపర్తి సుబ్బోజి, పెదకూరపాడు మండలం లింగంగుంట్లకు చెందిన పాలపర్తి సాంబయ్య, గుంటూరు లాలాపేటకు చెందిన కొలిశెట్టి రవి దుర్వ్యసనాలకు లోనై చోరీలకు పాల్పడ్డారని, ప్రకాశం, గుంటూరు జిల్లాలోని వివిధ మండలాల్లో 125 ట్రాన్స్ ఫారాలు చోరీ చేశారని


వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ అప్పలనాయుడు

చెప్పారు. ట్రాన్స్‌ఫారాల్లోని రాగివైర్లను కరిగించి విక్రయించిస్తారని, వీరిపై 21 పోలీస్‌స్టేషన్లలో 70 కేసులు నమోదయ్యాయని వివరించారు. వీరు ఇప్పటి వరకు దొంగిలించిన ట్రాన్స్‌ఫారాల విలువ రూ. 81.25 లక్షలు ఉంటుందని, వాటిలో రాగి విలువ రూ.9, 29,160 ఉంటుందని చెప్పారు. వీరిని శనివారం ఉదయం దుర్గి మండలం అడిగొప్పులలోని నిదానంపాటి క్రాస్ రోడ్డు వద్ద అరెస్టు చేసి రూ.7,56,500 రాగిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితులను దుర్గి ఎస్‌ఐ సుబ్బానాయుడు, రిక్టర్‌బాబు, అనిల్‌ను ఎస్‌పి అభినందించారు. వీరికి ప్రోత్సాహక బహుమతులు అందించేందుకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో గురజాల డిఎస్‌పి ప్రసాద్, నర్సరావుపేట డిఎస్‌పి నాగేశ్వరరావు, మాచర్ల రూరల్ సిఐ దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

గుట్కా స్థావరం గుట్టురట్టు

రూ.2 లక్షల విలువ చేసే సరుకు స్వాధీనం

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

పట్టణంలో గుట్టుగా నిర్వహిస్తున్న గుట్కా వ్యాపారాన్ని పోలీసులు గుట్టు రట్టు చేసి నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు వివరాల ప్రకారం పట్టణంలో శనివారం పలు చోట్ల దాడులు నిర్వహించామని ఈ దాడులలో సుమారు రెండు నుండి రెండు లక్షల విలువ చేసే గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పట్టణంలో కొంత కాలంగా గుట్టుగా నిర్వహిస్తున్న ఈ వ్యాపారంపై నిఘా ఉంచి పట్టుకున్నామని ఈ దాడుల్లో ఇద్దరిపై కేసు నమోదు చేసి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని మరొక వ్యక్తి పరారీలో ఉన్నాడని త్వరలోనే నిందుతుడిని పట్టుకుంటామని తెలిపారు. అనంతరం పట్టణ ఎస్సై మహ్మద్ రఫీ కేసు నమెదు చేశారు.


స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్లను చూపుతున్న ఎస్సై మహ్మద్ రఫీ


ముగ్గులు వేస్తున్న మహిళలు

అక్షయ పాఠశాల్లో ముగ్గుల పోటీ

ప్రజాశక్తి- ప్రత్తిపాడు

సంతూరు సబ్బుల కంపెనీ ఆధ్వర్యంలో ప్రత్తిపాడు అక్షయ పాఠశాల్లో సంక్రాంతిని పురస్కరించుకొని మహిళలకు ముగ్గులపోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మాజీమంత్రి రావెల కిషోర్‌బాబు పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి డి.భాగ్యారావు, ఎంపిటిసి బి.భాగ్యారావు, ఎంపిపి సిహెచ్.శ్రీనివాసరావు, సంతూరు సబ్బుల కంపెనీ ఏరియా మేనేజర్ ఎ.గణేష్, భద్రినారాయణ, పాఠశాల నిర్వాహకురాలు శ్రీవల్లి, మహిళలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో నలుగురికి గాయాలు

ప్రజాశక్తి - తుళ్ళూరు

రోడ్డుపక్కన ఉన్న స్కూల్ బస్సును టిప్పరు ఢీకొట్టడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ ఘటన రాజధాని ప్రాంతమైన తుళ్ళూరు మండలంలోని రాయపూడి వద్ద శనివారం చోటుచేసుకుంది. రాయపూడి దేవయ్యతోట సమీపంలో నిలిచి ఉన్న బస్సును తుళ్ళూరు వైపు నుంచి గ్రావెల్‌తో వస్తున్న టిప్పరు ఢీకొట్టింది. దీంతో బస్సు, టిప్పరు పక్కనున్న డొంకలోకి బోల్తా కొట్టాయి. ప్రమాదంలో బస్సు అద్దాలు పగిలాయి. ఈ ఘటనలో బస్సు డైవరు, క్లీనరు తీవ్రంగా గాయపడ్డారు. వీరితో పాటు టిప్పరు డైవరుకు కూడా స్వల్పంగా గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో స్కూల్ బస్సుల్లో విద్యార్థులు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

నరసరావుపేట రూరల్ : ముందు వెళ్తున్న లారీని కారు ఢీ కొనటంతో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన పట్టణంలోని మల్లమ్మ సెంటర్‌లోనిఫ్లై ఓవర్ బ్రిడ్జి మీద చోటుచేసుకుంది. బాధితుడు వివరాల ప్రకారం పిడుగురాళ్ళకు చెందిన గడిపూడి శ్రీకాంత్ పట్టణంలోని వినుకొండ రోడ్డులో గల మద్యం గోడౌన్‌లో సరుకు


తుళ్లూరులో బోల్తాకొట్టిన స్కూల్ బస్సు

కొనుగోలు చేసుకొని తిరిగి వెళ్తుండగా ఫ్లై ఓవర్‌పై ముందు వెళ్తున్న లారీ షడన్ బ్రేక్ వేయడంతో వెనుక ఉన్న కారు అదుపు తప్పి ముందున్న లారీని ఢీ కొనటంతో కారు నుజ్జు నుజ్జు అయి ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారంతో క్షత గాత్రున్ని 108 వాహనంలో ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. లారీని అదుపులో తీసుకొని స్టేషన్‌లోకి తరలించారు. ఒకటోవ పట్టణ పోలీసులు డ్రైవర్‌ను అదుపులో తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రజారక్షణే పోలీస్ ధ్యేయం

జిల్లా రూరల్ ఎస్పీ అప్పలనాయుడు


గ్రామస్తులతో మాట్లాడుతున్న రూరల్ ఎస్‌పి


విద్యార్థులతో మాట్లాడుతున్న రూరల్ ఎస్‌పి అప్పలనాయుడు

ప్రజాశక్తి -వినుకొండ

ప్రజల రక్షణే పోలీస్‌శాఖ తక్షణ కర్తవ్యమని జిల్లా రూరల్ ఎస్పీ సిహెచ్.వి అప్పలనాయుడు అన్నారు. బొల్లాపల్లి మండల కేంద్రంలోని బండ్లమోటు పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన మీతో మీ ఎస్పీ కార్యక్రమానికి ఆయన హజరై ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రజలు శాంతి యుత జీవనాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. ఘర్షణలు, వివాదాలు సమస్యలకు పరిష్కారాలు ఇవ్వవని చెప్పారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కృషిచేస్తున్నామని ఎస్పీ వివరించారు. అందులోభాగంగా నేరాల సంఖ్య తగ్గిందన్నారు. పోలీసుశాఖ అత్యాధునిక , సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చి బాధితులకు రక్షణ కల్పించేదుకు పోలీస్‌శాఖ పనిచేస్తుందన్నారు. ప్రజల చైతన్యంతోనే క్రైం రేట్ తగ్గుతుందని ఆయన అన్నారు. పోలీసులు ప్రజా సేవకులని, ప్రజలు, ముఖ్యంగా చదువుకున్న యువత బాధ్యతతో వ్యవహరించినపుడే శాంతి భద్రతల సమస్య తలెత్తదన్నారు. అసాంఘీక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నామన్నారు. జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన బొల్లాపల్లిలో గతంలో మావోయిస్టుల కదలికలు ఉండేవని, ప్రస్తుతం ఆపరిస్థితి లేకపోయినప్పటికీ ప్రజలు జాగరూకథతో వ్యవహరించాలన్నారు. విద్యద్వారా ప్రజల్లో మార్పువస్తుందని, బొల్లాపల్లి ప్రాంత ప్రజలంతా తమ చిన్నారులను విద్యావంతులను చేయాలని ఆయన ఆకాంక్షించారు. మండలంలోని లక్ష్మీపురం తండా వాసులు తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేదని, కేవలం మోటర్ సైకిల్ మాత్రమే వెళ్ళగలదని, రహదారి లేకపోవటం వల్ల తండా వాసులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామని ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎస్పీ లక్ష్మీపురం తండాకు పోలీసు అధికార బృందంతో కలిసి మోటార్ సైకిల్ పై గ్రామానికి చేరుకొని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోడ్డు సమస్య పరిష్కరించేందుకు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తామన్నారు. అలాగే గతంలో మావోయిస్టులు పేల్చిన బండ్లమోటు పోలీస్‌స్టేషన్‌ను ఆయన సందర్శించారు. కార్యక్రమంలో నరసరావుపేట డిఎస్పీ కె. నాగేశ్వరరావు, రూరల్ సిఐ కోటేశ్వరరావు, ఎస్సై విజయ్ చరణ్ పాల్గొన్నారు.


నిందితురాలు శ్రీవిద్యతో పోలీసులు

భర్త హత్య కేసులో భార్య అరెస్టు

ప్రజాశక్తి - నాదెండ్ల

వివాహేతర సంబంధానికి అడ్డువస్తాడనే కారణంతో తన బావతో కలసి భర్తను అతమార్చిన ఘటనలో నిందితురాలని శనివారం పోలీసులు అరెస్టు చేశారు. ఫిరంగిపురం మండలం, పొనుగుబాడు గ్రామానికి చెందిన నల్లమోతు నరేంద్రను తమ బావతో కలిసి శ్రీవిద్య ఈనెల 20వ తేదీన హత్య చేసిన ఘటన పాఠకులకు విదితమే. ఈ కేసులో ఎ4 నిందితురాలైన శ్రీవిద్యను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు చిలకలూరిపేటరూరల్ సిఐ శోభన్‌బాబు తెలిపారు. విచారణలో నాదెండ్ల ఎస్సై కె.చంద్రశేఖర్, టిఎస్సై రామాంజనేయులు, నాదెండ్ల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుధ్ఘాతంతో వరిగడ్డి, పురిపాక దగ్ధం

ప్రజాశక్తి-ఈపూరు

విద్యుధ్ఘాతంతో వరిగడ్డి ట్రాక్టర్ దగ్ధమైన ఘటన మండలంలోని అగ్నిగుండాలలో శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తిరుమలశెట్టి చెన్నారావు పొలం నుండి ఇంటికి ట్రాక్టర్‌లో రెండెకరాల వరిగడ్డిని తరలిస్తుండగా గ్రామ సమీపంలో ఉన్న విద్యుత్‌తీగలు తగిలి మంటలు వ్యాపించి పూర్తిగా కాలిపోయాయి. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది ఘటన ప్రాంతానికి చేరుకొని మంటలను అదుపుచేశారు. కాలిపోయిన వరిగడ్డి విలువ రూ.25 వేలు ఉంటుందని బాధితుడు తెలిపాడు.

యడ్లపాడు : మండల కేంద్రమైన యడ్లపాడులో వాటిల్లిన అగ్ని ప్రమాదంలో రూ.2 లక్షలు విలువ చేసే ఆస్తి నష్టం జరిగింది. గ్రామానికి చెందిన బోడావుల బ్రహ్మయ్య అనే వ్యక్తికి చెందిన గొడ్లచావడి అగ్నికి ఆహుతి అయింది. మంటలు నిలువెత్తున ఎగసిపడటంతో పక్కన ఉన్న నివాస గృహానికి మంటలు వ్యాపించాయి. అగ్నికి ఆహుతైన గొడ్ల చావిడి విలువ రూ.1.50 లక్షలు ఉంటుంది. పక్కనే ఉన్న వివి.రెడ్డికి చెందిన నివాస గృహంలో ఎలక్ట్రానిక్ వస్తువులు అగ్నికి కాలిపోయాయి. వీటి నష్టం రూ.50 వేలు ఉంటుందని అంచన. గ్రామస్తులు మంటలను అదుపు చేస్తుండగా చిలకలూరిపేట నుండి అగ్నిమాపక యంత్రం వచ్చి మంటలను పూర్తిగా ఆర్పివేశాయి. రెవెన్యూ సిబ్బంది ప్రమాద అంశాలను రికార్డు చేశారు.



గొట్టిపాడులో పీస్ కమిటీ

ఇరు పక్షాలతో చేతులు కలిపిస్తున్న రావెల, ఎస్‌పి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

పెదగొట్టిపాడులో ఇరువర్గాల వారు ఘర్షణకు సంబంధించి ఇప్పటివరకు గ్రామంలో పోలీస్ బందోబస్తుల మధ్య గ్రామస్తులు ఉత్కంఠ భరితంగా ఏం జరుగుతుందోనని కాలం వెల్లబుచ్చారు. ఈ నేపథ్యంలో శనివారం పోలీసులు, ఉన్నతాధికారులు ఇరువర్గాల పెద్దలతో పీస్ కమిటీని ఏర్పాటు చేసి సయోధ్య చేశారు. దీంతో గ్రామ ప్రజలు, మండల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కార్యక్రమాలలో మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు, గుంటూరు అర్బన్ ఎస్‌పి విజయరావు పాల్గొన్నారు.

సిపిఎస్ ఉద్యోగుల కొవ్వొత్తుల ర్యాలీ

పొన్నూరు రూరల్ : ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం కంటే నూతన పెన్షన్ విధానంలో ప్రయోజనాలు అధికమని ప్రభుత్వం పేర్కొనడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని సిపిఎస్ ఉద్యోగులు పేర్కొన్నారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ఐలాండ్ సెంటర్లో శనివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో దయానందకుమార్, ప్రశాంతి, రిజ్వాన్ పాల్గొన్నారు.

మద్యం దుకాణంలో టాస్క్ ఫోర్స్ తనిఖీలు

తెనాలిటౌన్: పట్టణంలోని ఓ వైన్ షాపుపై టాస్క్ ఫోర్స్ సిబ్బంది దాడులు చేసినట్లు విశ్వసనీయ సమాచారం, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో దాడులు చేసిన అధికారులు నాలుగు కేసుల మద్యం స్వాధీనం చేసుకున్నారు. చినరావూరులో బెల్ట్‌షాపుపై దాడిచేసి, షాపును సీజ్ చేశారు. పలు వైన్ షాపులపైనా దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

ఫ్యామిలీ కౌన్సెలింగ్‌లో 12 కేసుల విచారణ

తెనాలిటౌన్: సబ్ డివిజన్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఫ్యామిలీ కౌన్సిలింగ్‌లో 12 కేసులు విచారించారు. వాటిలో మూడు పరిష్కారంకాగా, మిగిలినవి వాయిదా వేశారు. కౌన్సిలింగ్‌లో డాక్టర్ జీవనలత, డాక్టర్ సౌజన్య, ఎం.వెంకటేశ్వర్లు, ఆర్ఎస్ శంకరరావు పాల్గొన్నారు.

వన్‌టౌన్ ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

తెనాలిటౌన్: వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పి.వెంకటసుబ్బారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇప్పటి వరకూ నెల్లూరు జిల్లాలో పనిచేశారు. తాజా బదిలీల్లో తెనాలికి వచ్చారు.




ఎమ్మార్పీఎస్ దీక్ష భగ్నం.. నాయకుల అరెస్ట్

తెనాలిటౌన్: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని, మంద కృష్ణమాదిగను విడుదల చేయాలంటూ ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష భగ్నమైంది. ఐతానగర్ బాప్టిస్టు చర్చి వద్ద నాలుగు రోజులుగా పట్టణ అధ్యక్షుడు కొండముడి బోసుబాబు, డివిజన్ నాయకుడు కాకాని సాంబయ్య నిరాహార దీక్ష చేస్తున్నారు. శనివారం శిబిరం వద్దకు వచ్చిన పోలీసులు వారిరువురినీ వాహనంలో బలవంతంగా ఎక్కించారు. వైద్య పరీక్షల నిమిత్తం తెనాలి జీజీహెచ్‌కు తరలించారు.

పేదలకు వస్త్రాల పంపిణీ

తెనాలిటౌన్: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని యడ్ల లింగయ్య కాలనీలోని పేదలకు శనివారం కృపాసత్య మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో వస్త్రాలను పంపిణీ చేశారు. క్రిస్మస్ నుంచి పలు ప్రాంతాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మినిస్ట్రీస్ అధినేత పాస్టర్ టైటస్ వెల్లడించారు. కార్యక్రమంలో దైవ సేవకులు సైమన్‌రాజు, సంఘ సభ్యులు డేవిడ్‌సన్, ప్రదీప్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే దొడ్డపనేని ఇందిర జయంతి



తెనాలి: మాజీ ఎమ్మెల్యే దొడ్డపనేని ఇందిర జయంతిని శనివారం నిర్వహించారు. దొడ్డపనేని ఇందిర మున్సిపల్ బాలికల పాఠశాలలో గత ఏడాది 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపిక, నగదు పారితోషికం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గోగినేని ఉమ, డాక్టర్ రూపేష్‌బాబు, హెచ్ఎం వి.శాంతకుమారి, వి.శ్రీలక్ష్మి, కె.శ్రీను పాల్గొన్నారు.

జన్మభూమిలో సమస్యల వెల్లువ





కమిషనర్‌ను నిలదీస్తున్న ప్రజలు, గాయపడిన బాలుడు (ఇన్‌సెట్)

ప్రజాశక్తి-తెనాలి

జన్మభూమి – మా ఊరులో సమస్యలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే నాలుగు విడతలుగా జన్మభూమి నిర్వహించి అర్హులందరికీ పథకాలు అందించామని చెపుతున్నా రేషన్‌కార్డులు, పింఛన్లు, సదరన్ సర్టిఫికెట్ల కోసం అర్జీలు అందుతూనే ఉన్నాయి. ఎన్నిమార్లు అర్జీలు పెట్టినా తమకు న్యాయం జరగడం లేదని అధికారులను ప్రజలు నిలదీస్తున్నారు. పట్టణంలోని 17, 18, 19, 20 వార్డుల్లో జన్మభూమి సభ శనివారం నిర్వహించారు. ఎక్కువగా ఫించన్, రేషన్ కార్డుల కోసం అర్జీలొచ్చాయి. అర్హతున్నా ఎందుకు మంజూరు చేయరని పలువురు ప్రశ్నించడంతో అధికారులు పొంతనలేని సమాధానాలిచ్చారు. 19వ వార్డు సభలో తమకు వికలాంగ ఫించన్ అందలేదని తవ్వా ఉదయ్‌కుమార్ తల్లి అధికారులను ప్రశ్నించారు. సదరన్ క్యాంపులో నమోదు చేయించుకున్నా న్యాయం జరగపోవడం ఏమిటని ప్రశ్నించారు. రేషన్‌కార్డు కోసం పలుమార్లు దరఖాస్తు చేసినా పట్టించుకోవడం లేదని మరో మహిళ అన్నారు.

చిన్నారికి గాయాలు

19వ వార్డు సభలో స్టేజీపై ఆడుకుంటూ కింద పడి నిఖిల్ అనే చిన్నారి తలకు గాయాలయ్యాయి. అక్కడ ఉన్న వైద్యులు ప్రాథమిక చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రికి వెళ్లాలని పంపించారు. బాలుడి తలకు బలమైన గాయాలైనా అధికారులు స్పందించి వైద్యశాలకు తరలించడంతో నిర్లక్ష్యంగా వ్యవహరించారని అక్కడివారు విమర్శించారు. ఇదే కార్యక్రమంలో ప్రజల నుండి ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవడంతో ఏర్పాటు చేసిన కుర్చీలు వెలవెలబోయి.

బాలుడికి బాలికల యూనిఫాం

మున్సిపల్ ఛైర్మన్ ప్రాతినిధ్యం వహిస్తున్న 20వ వార్డులో విద్యార్థులకు యూనిఫామ్‌ను పంపిణీ చేశారు. అయితే బాలికలకు అందజేసే గౌన్‌ను బాలుడికి అందించారు. దాన్ని చూసుకున్న విద్యార్థి ఏమి చేయాలో తెలియక అక్కడ నుండి నిష్క్రమించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పెండేల వెంకట్రావు, కమిషనర్ కె.శకుంతల, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ హస్సీ, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు 5కె రన్

జన్మభూమిలో భాగంగా ఆదివారం 5కె రన్ నిర్వహిస్తున్నట్లు కమిషనర్ శకుంతల తెలిపారు. మున్సిపల్ కార్యాలయం నుండి చినరావూరులోని సత్యనారాయణ పార్కు వరకు నిర్వహించే రన్‌లోఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్, ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

కొలకలూరు, హాఫ్‌పేటలో పంచాయతీ కార్యాలయాల వద్ద సభలు నిర్వహించారు. కొలకలూరు సభలో ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొని రేషన్‌కార్డులు, పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కాలిశెట్టి నాంచారమ్మ, హాఫ్‌పేట సర్పంచ్ యనమల రవిచంద్రకుమార్, ఎంపిపి ఎస్.వెంకట్రావ్ జెడ్పీటీసీ అన్నాబత్తుని జయలక్ష్మి, తహశీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, ఎంపీడీవో జి.వాణి, కొలకలూరు సొసైటీ అధ్యక్షులు గద్దె వెంకట్రావ్, ఏడీఏ డి.కృష్ణదేవరాయలు పాల్గొన్నారు.

అధికారుల పనితీరుపై అసంతృప్తి



ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల స్థాయిలో జరిగే ఆయా రకాల పనులను అధికారులు సక్రమంగా నిర్వర్తించడం లేదని, దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సూరేపల్లి సర్పంచ్ అయ్యనంపూడి సింధురమేష్ ప్రత్యేకాధికారి దృష్టికి తీసుకొచ్చారు. శనివారం సూరేపల్లి, ఆళ్లమూడిలో సభలు నిర్వహించారు. వ్యవసాయ శాఖ ద్వారా అమలయ్యే పథకాలు రైతులకు తెలియడం లేదని, రాయితీపై అందించే పరికరాలు రిజర్వేషన్ ప్రకారం అందించకుండా వారికి అనుకూలమైన వారికి పంపిణీ చేసుకుంటున్నారని, మండలవ్యవసాయాధికారి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని రమేష్ పేర్కొన్నారు. మండల సర్వేయర్ నెలల తరబడి భూముల సర్వే కోసం కార్యాలయాల చుట్టూ తిప్పించుకుంటున్నారని సూరేపల్లిలో ఇళ్ల స్థలాలు సర్వే నిర్వహించాలని కోరినా పట్టించుకోవడం లేదని టిడిపి జిల్లా కార్యదర్శి యరగళ్ల సాంబయ్య విమర్శించారు. సర్వే సమస్యలు 12వ తేదీన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ కెవిఎల్.ప్రసాద్ బదులిచ్చారు. కార్యక్రమంలో ఎంపిపి వాకా సుధా, ఆళ్లమూడి సర్పంచ్ దేవరకొండ లక్ష్మయ్య, ప్రత్యేకాధికారి జనార్ధనరావు, ఎంపిడిఒ గుమ్మడి సాంబశివరావు, ఇఒపిఆర్‌డి సునీత పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అమర్తలూరు

బోడపాడు, ప్యాపర్రులో నిర్వహించిన సభల్లో ప్యాపర్రు ఉపసర్పంచ్ ఎం.సాంబశివరావు మొక్కలు నాటారు. మొక్కలు కొనుగోలుకు ఆర్థిక సహాయాన్ని ఉపసర్పంచ్ అందించారు. కార్యక్రమంలో ఎంపిపి బొంతా నాగమల్లేశ్వరి, బోడపాడు, ప్యాపర్రు సర్పంచ్‌లు గెరా శాంసన్, సొంగా పార్వతి, తహశీల్దార్ అజయ్‌కుమార్‌రాజు, ఎంపిడిఒ పి.శ్రీనివాసులు, డిటి జి.నాంచారయ్య, ఇఒపిఆర్‌డి మరియాదేవి పాల్గొన్నారు.

నేడు మోపర్రు ఆశ్రమంలో వైద్యశిబిరం

అమర్తలూరు: మండల పరిధిలోని మోపర్రులోని రమాదేవి పిల్లల ఆశ్రమంలో ఆదివారం పిల్లలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జెడ్‌పిటిసి డాక్టర్ వందోలు పుష్పలత తెలిపారు. 12 ఏళ్లలోపు పిల్లలందరికీ వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.

వెనిగళ్లలో 'జన్మభూమి-మీవూరు'

పెదకాకాని: స్థానికంగా శనివారం నిర్వహించిన ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్రకుమార్ మాట్లాడారు. 166 మందికి రేషన్‌కార్డులు మంజూరుకాగా వారిలో 30 మందికి వాటిని అందజేశారు. 170 మందికి నూతనంగా పింఛన్లు ఇవ్వనున్నట్లు అధికారులు తెలియజేశారు. కార్యక్రమానికి సర్పంచ్ తులసీబాయి అధ్యక్షత వహించగా ఎంపిపి చంద్రిక, ఎంటిసి అల్లాద్దీన్, నోడల్ అధికారి, తహశీల్దార్ పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి, నృత్య ప్రదర్శనలు చేశారు.

ఫ్రెండ్స్ యూత్ దాతృత్వం

బాపట్ల రూరల్ : పట్టణంలోని 5వ వార్డులో శార ఫెయిత్ ఫౌండేషన్‌లోని 40 మంది అనాథ పిల్లలకు శనివారం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో , కిరణ్ , సుభాని , సుధాకర్ , రెహమాన్ , యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలను అభివృద్ధి చేయండి సార్

ప్రజాశక్తి-బాపట్లరూరల్

పాఠశాలను అభివృద్ధి చేయండి సార్ అంటూ ఏడో తరగతి విద్యార్థిని శనివారం మండలంలోని వెదుళ్లపల్లిలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో అధికారులకు ఫిర్యాదు చేసింది. వెదుళ్లపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి విద్యార్థిని ఎమ్. భానులేఖ తమ పాఠశాలలో విద్యార్థులు కూర్చునేందుకు బల్లలు, ఆడుకునేందుకు ఆటస్థలం, తరగతి గదులను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్సీని అన్నం సతీష్ ప్రభాకర్‌ను కోరింది. అదే విధంగా పాఠశాల్లో హిందీ ఉపాధ్యాయురాలు పోస్టు ఖాళీగా ఉందని వెల్లడించింది. ఈ సందర్భంగా భానులేఖ మాట్లాడుతూ ప్రస్తుతం పాఠశాలలో 750 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, వచ్చే విద్యాసంవత్సరానికి పాఠశాలను అభివృద్ధి చేస్తే వెయ్యి మంది విద్యార్థులు చదివే అవకాశం ఉందని అధికారులకు వివరించింది. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో పాఠ్య పుస్తకాల్లోని పాఠాలతో పాటు బయట జరుగుతున్న విషయాలను కూడా స్వేచ్ఛగా ఉపాధ్యాయులు తెలియజేస్తున్నారని చెప్పింది. ఇలా తెలియజేయడం వల్ల పాఠాలతో పాటు జనరల్‌నాలెడ్జ్ కూడా మెరుగుపరు చుకునే అవకాశం ఉందని విద్యార్థి తెలిపింది. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ అన్నం త్వరలోనే పాఠశాలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా గ్రామంలోని పేదలందరికీ ఇళ్లు లేనివారు, గృహ నిర్మాణానికి అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. చంద్రన్న బీమా ద్వారా మంజూరైన రూ.5 లక్షలు నగదును బాధితునికి అందజేశారు.

ప్రతి దరఖాస్తు స్వీకరిస్తాం, త్వరలో పరిష్కరిస్తామని ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని 20వ వార్డు భీమవారిపాలెంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎల్.రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్మెన్ జి.ప్రమీలారాణి, టి.నారాయణ, కౌన్సిలర్లు సి.సాయిరాం, వై.నాగరాజు, కమిషనర్ వెంకట కృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కర్లపాలెం

మండలంలోని యజలి గ్రామంలో నిర్వహించిన సభలో ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ అంజనేయరాజు, జడ్‌పి.టి.సి. గుంపుల కన్నయ్యయం.పి.పి. మాడా వెంకటరత్నం, మండల పార్టీ అధ్యక్షుడు ఎన్.వెంకటస్వామి, సర్పంచ్ జి.శివ, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుని ఎన్నిక

పెదకాకాని: నంబూరులోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయంలో శనివారం మండల ఆర్యవైశ్య సంఘ సమావేశం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి వనమా వేణుగోపాలరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షునిగా వంక ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఆలపాటి వీరయ్య, కోశాధికారిగా ఊర బాలకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎస్.ప్రతాప్, ఎన్నికల అధికారిగా ఎ.నాగేశ్వరరావు, పరిశీలకులుగా బి.రామారావు, బి.శ్రీనివాసరావు, ఎమ్.వెంకటేశ్వరరావు విచ్చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని వేణుగోపాలరావు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రతాప్ మాట్లాడుతూ మండలంలోనిపేద ఆర్యవైశ్య విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు.

కర్లపాలెం: మండల ఆర్య వైశ్య కల్యాణ మండపంలో ఆ సంఘం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షులుగా తూనుగుంట్ల వెంకట సుబ్బారావు, కార్యదర్శిగా కూనం చంద్ర శేఖర్, ట్రెజరర్‌గా కోడూరి చంద్రను ఎన్నుకొన్నారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులుగా పోకూరి సుబ్బారావు పరిశీలకులుగా పి.నాగేశ్వరరావు, పి.శ్రీనివసరావు, పి.వెంకటేశ్వర్లు కె.మురళి, టి.లలితబాబు పాల్గొన్నారు .



స్టడీమెటీరియల్ అందజేస్తున్న సర్పంచ్ పానకాలరెడ్డి

స్టడీ మెటీరియల్ పంపిణీ

తాడేపల్లి : పెనుమాక జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం విద్యార్థులకు పదోతరగతి స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కళ్లం పానకాలరెడ్డి, ప్రధానోపాధ్యాయులు షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కళ్లం రాజశేఖరరెడ్డి, ఉప సర్పంచ్ పి.జానీఖాన్, వాణిజ్య విభాగపు మండల అధ్యక్షులు కోటిపల్లి మాణిక్యాలరావు పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

తాడేపల్లి : సంక్రాంతిక ఆటల పోటీలు నిర్వహించాలని నిర్ణయించినట్లు డివైఎఫ్ఐ తాడేపల్లి డివిజన్ అధ్యక్షులు బి.మౌనీష్ తెలిపారు. తాడేపల్లి డివిజన్‌లోని ఇస్లాంపేట, లెనిన్ కాలనీలో డివైఎఫ్ఐ విస్తృత సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో మౌనీష్ మాట్లాడుతూ సంక్రాంతికి జూదాలు, కోడిపందాలు, ఇతర వ్యసనాలకు యువత పోకుండా ఆటల పోటీలు నిర్వహించాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఏర్పాటుచేశారు. కార్యదర్శిగా ముదిరి తేజ, అధ్యక్షులుగా బి.ప్రసాద్‌లను ఎన్నుకున్నారు. మరో 14మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

ఘనంగా ఎన్ఆర్ఐ ఐటి ఇంజినీరింగ్ కళాశాల పదో వార్షికోత్సవం



మాట్లాడుతున్న వైస్ ఛాన్సలర్ కుమార్

మేడికొండూరు : ప్రపంచవ్యాప్తంగా వివిధ మాధ్యమాల ద్వారా అందుబాటులో ఉన్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అధ్యాపకులు, విద్యార్థులు అందిపుచ్చుకోవాలని జేయన్‌టియు వైస్‌ఛాన్స్‌లర్ వియస్‌యస్ కుమార్ అన్నారు. మండలంలోని విశదల అడ్డరోడ్డువద్ద ఉన్న ఎన్ఆర్ఐ ఐటి ఇంజినీరింగ్ కళాశాల పదో వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జెఎన్‌టియు వైస్‌ఛాన్సలర్ కుమార్ మాట్లాడుతూ సమాచార నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ ఉత్తమ ఉపాధి అవకాశాలు అందుకోవాలన్నారు. జేయన్‌టియు అంతర్జాలం ద్వారా అందిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్ని అనుబంధ కళాశాలలు వినియోగించుకోవాలన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, తెనాలి ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజాభివృద్ధికి ఇంజినీరింగ్ పరిజ్ఞానం ఎంతో అవశ్యకత సంతరించుకుందన్నారు. విద్యార్థులు మంచి నాయకత్వలక్షణాలు అలవర్చుకొని ఉత్తమ ఇంజనీర్లుగా సమసమాజ నిర్మాణానికి పాటుపడాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవియస్ఎస్‌వి ప్రసాదరావు కళాశాల వార్షిక ప్రగతి నివేదిక తెలియజేశారు. విద్యాసంవత్సరంలో ఉత్తమ ప్రతిభకనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అతిథులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలురకాల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో కళాశాల సిఇఒ రామకోటేశ్వరరావు, ఫైనాన్స్ అడ్వైజర్ ఉమా మహేశ్వరరావు, యస్ఎఫ్ఆర్‌యస్ ఏఓ రవిప్రసాద్, వివిధ విభాగాధిపతులు, కె చంద్రమౌళి, బి నాంచారయ్యపి రవికుమార్, రహమాన్, కోటేశ్వరరావు, రమాశైలజ, వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ కె శ్రీహరిరావు, సియస్‌ఇ హెచ్ఒడి యస్ వెంకటనారాయణ, ఏఓ బి సీతారామయ్య, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ముస్లిములకు సబ్‌ప్లాన్ ఏర్పాటుపై హర్షం

మంగళగిరి : ముస్లిములకు సబ్‌ప్లాన్ ఏర్పాటుచేస్తానని వైసిపి అధ్యక్షులు జగన్మోహనరెడ్డి ప్రకటించడంపై వైసిపి మైనార్టీ సెల్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మైనారిటీల ఆర్థికాభివృద్ధికి వైసిపి ఎల్లప్పుడూ ముందుంటుందని మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫిరోజ్ పేర్కొన్నారు. సమావేశంలో షేక్ మస్తాన్, ఎంపిటిసి షేక్ అన్వర్, అబ్దుల్ రజాక్, షేక్ బిజిలి, షేక్ బిలాల్ తదితరులు పాల్గొన్నారు.

విజెలో ఉద్యోగ మేళా

ప్రజాశక్తి-మంగళగిరి

విజె జూనియర్, డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించారు. మేళాలో 77 మంది విద్యార్థులు హాజరుకాగా వారిలో 13మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్లుగా ఎపిఎస్ఎస్‌డిసి ప్రాజెక్టు మేనేజర్ పి.అజేష్ చౌదరి తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైనవారిని విజె జూనియర్ కళాశాల కరస్పాండెంట్ పి.రాజశేఖర్ అభినందించారు. ఉద్యోగ మేళాను నిర్వహించిన ఎపిఎస్-ఎస్‌డిసికి చెందిన సిహెచ్. ప్రసన్నకుమార్, ఎం.వీరాంజనేయులు, ఎ.మోహన్‌బాబు, వివిధ సంస్థల హెచ్ఆర్ కన్సల్టెన్సీ లను విజె జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎ.సత్యనారాయణ అభినందించారు.

సర్పంచ్‌కు ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి - దుగ్గిరాల

మోరంపూడి సర్పంచ్ కాటూరి సాంబశివరావు తండ్రి కాటూరి మాధవరావు శుక్రవారం మరణించారు. ఈ సందర్భంగా మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి శనివారం మోరంపూడి గ్రామంలోని కాటూరి సాంబశివరావు ఇంటికి వచ్చి పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎడ్ల సాయికృష్ణ, వైసిపి మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ సుబానీ, కాంద్రు విక్టర్ కళ్యాణరావు, ఇత్తడి చంటి పాల్గొన్నారు.

కంటి తుడుపు చర్యగా రేషన్‌కార్డుల పంపిణీ

మంగళగిరిలో ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు



మంగళగిరిలో



దుగ్గిరాలలో



తాడేపల్లిలో

ప్రజాశక్తి - మంగళగిరి

పట్టణంలోని 15, 16, 17 వార్డుల్లో జన్మభూమి శనివారం జరిగింది. ఆయా సభల్లో మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి పాల్గొన్నారు. అయితే రేషన్‌కార్డుల పంపిణీ ప్రక్రియ గందరగోళంగా మారింది. జన్మభూమిలో కార్డులు పంపిణీచేస్తున్నారంటూ అధికారులు ఆర్భాటంగా ప్రకటించి కంటి తుడుపు చర్యలతో సరిపెడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం కొద్దిమందికి మాత్రమే కార్డులు పంపిణీచేసి మిగిలినవారికి స్ప్లిట్ కార్డులు వస్తాయని మీసేవా కేంద్రానికి వెళ్ళాలని అధికారులు దాటవేత ధోరణిలో సమాధానం ఇవ్వడం గందరగోళానికి గురిచేసింది. మీ సేవా కేంద్రానికి వెళ్ళి స్ప్లిట్ కార్డుల పంపిణీ ప్రక్రియపై రెవెన్యూ అధికారులు ఎలా పొందాలో తెలియని పరిస్థితి నెలకొని ఉంది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్‌వి.నాగేశ్వరరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు మునగపాటి వెంకటమారుతిరావు, నందం అబద్ధయ్య, వార్డు కౌన్సిలర్స్ కలకోటి స్వరూపరాణి, గోలి నాగ శ్రీనివాసరావు, మునగాల నాగలక్ష్మి, మున్సిపల్ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ

గ్రామాల్లో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. మండలంలోని మోతడకలో పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఒ డి.నరేంద్రబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని దీని పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చెరువు భూమిలో నివాసముంటున్న నిర్వాసితులకు పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం ద్వారా జి ప్లస్ -3 భవనాల్లో ఫ్లాట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. గ్రామకంఠం పరిధిలో సొంత స్థలాలు ఉండి రిజిస్ట్రేషన్ కాకపోవడంతో పంచాయతీ వారు, రెవెన్యూ వారు ఒకరిపై ఒకరు చెప్పుకోవడం సరికాదన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలకు రుణాలు మంజూరు కావడంలేదని, గ్రామస్తులు సభ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కమిషనర్ పి.లక్ష్మీనరసింహం ఎస్‌సి, ఎస్‌టిలకు బ్యాంకర్లు ఎందుకు రుణాలు మంజూరుచేయడంలేదని ఎంపిడిఒను అడిగారు. రుణాలు మంజూరుచేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. గ్రామానికి చెందిన 20 మంది వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరారు. అనంతరం గ్రామంలోని శ్రీరామోన్నత ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో ఏర్పాటుచేసిన డిజిటల్ తరగతి గదులను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వడ్లమూడి పూర్ణచంద్రరావు, ఎంపిపి రిజ్వానా, సర్పంచ్ దొడ్డా వీరయ్య, జిల్లా టిడిపి కార్యదర్శి కంచర్ల శివరామయ్య, మండల పార్టీ అధ్యక్షులు శివరామకృష్ణ, గుంటుపల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై రగడ

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని చిలువూరులో ప్రయివేటు కాంట్రాక్టర్ ద్వారా మరుగుదొడ్లు నిర్మించడం తీవ్ర గందరగోళానికి దారితీసింది. జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని శనివారం సర్పంచ్ షేక్ షంషూన్ అధ్యక్షతన నిర్వహించారు. మరుగదొడ్ల విషయమై ఎస్‌సి, ఎస్‌టి పేదలకు లబ్ది చేకూర్చేందుకు ప్రయివేటు వ్యక్తులకు అప్పగించామని తహశీల్దార్ మల్లి స్వర్ణలతమ్మ గ్రామస్తులు అడిగిన ప్రశ్నకు వివరణ ఇచ్చారు. అనంతరం ట్రైనీ కలెక్టర్ స్వప్నిల్ మాట్లాడుతూ కార్యక్రమాన్ని పక్కదోవ పట్టించవద్దని ప్రజలను, అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ ఇళ్ళస్థలాల విషయమై ఐదు ఎకరాల్లో 256 నుండి 276మందికి ఇవ్వడానికి అవకాశాలు ఉన్నాయని, విచారణ కూడా పూర్తయిందని జన్మభూమి కార్యక్రమం పూర్తయిన తరువాత పంపిణీచేస్తామన్నారు. జెడ్‌పిటిసి ఏళ్ల జయలక్ష్మి మాట్లాడుతూ గ్రామానికి 375 మరుగుదొడ్లు మంజూరుకాగా 230 మాత్రమే పూర్తి అయ్యాయని ఇంకా 140 పూర్తి కావాల్సి ఉందని వివరించారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈటిపిఆర్‌డి నాగలక్ష్మీ, ప్రత్యేక అధికారి స్వామి, దుగ్గిరాల యార్డు చైర్మన్ కేశంనేని శ్రీధర్, చిలువూరు నీటి సంఘాల అధ్యక్షులు తోటకూర సీతారామయ్య, ఎంపిపి చల్లపల్లి భారతిదేవి, షేక్ నిజాముద్దీన్, షేక్ ఖాదర్‌బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో రేషన్‌కార్డుల కోసం 74, ఎన్‌టిఆర్ గృహాల కోసం 17, మరుగుదొడ్లు 5, ఇళ్ల స్థలాల కోసం 125, పింఛన్ 57, ఇతరులు 20 మొత్తం 298 అర్జీలు వచ్చాయని అధికారులు వెల్లడించారు.

ప్రజాశక్తి - తాడేపల్లి

మండలంలోని కుంచనపల్లిలో శనివారం జన్మభూమి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రన్నబీమా కార్డులు, సంక్రాతి కానుకలు లబ్ధిదారులకు అందజేశారు. రైతు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇచ్చారు. రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీచేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి దండమూడి శైలజారాణి, తహశీల్దార్ ఎం.పద్మనాభుడు, ఎంపిడిఒ బాలునాయక్, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, సర్పంచ్ శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు అమ్మిశెట్టి రంగారావు, డి.మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి పట్టణంలోని 7,8 వార్డుల్లో శనివారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమం జరిగింది. 7వ వార్డులో 72 అర్జీలు, 8వ వార్డులో90 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ కె.మహాలక్ష్మి, కమిషనర్ బిక్కిరెడ్డి శివారెడ్డి, వైస్ చైర్మన్ డి.రామకృష్ణారెడ్డి, 7వ వార్డు కౌన్సిలర్ చింతపల్లి సుమలత, 8వ వార్డు కౌన్సిలర్ దర్శి విజయశ్రీ, 9వ వార్డు కౌన్సిలర్ ఎం.కుమార్, 11వ వార్డు కౌన్సిలర్ డేవిడ్‌రాజు, జన్మభూమి టౌన్ లెవల్ కమిటీ సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



తాడికొండలో

కార్మికులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-తుళ్ళూరు

మండల కేంద్రమైన తుళ్ళూరులోని తూర్పువీధికి చెందిన తాపీమేస్త్రీ నేలపాటి శ్రీనివాసరావు శనివారం భవన నిర్మాణరంగ



కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా కార్మికులకు దుస్తులు అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాజధాని ప్రాంతం తుళ్ళూరుకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన కార్మికులకు దుస్తులు పంపిణీచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ ఎంపీపీ నాగేశ్వరరావు మృతి

ప్రజాశక్తి-తుళ్ళూరు

మండల పరిధిలోని బోరుపాలెం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ యంపరాల నాగేశ్వరరావు శనివారం మృతిచెందారు. స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ నాగేశ్వరరావులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులు అర్పించారు. టిడిపికి నాగేశ్వరరావు ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. నాగేశ్వరరావుకు నివాళులు అర్పించిన వారిలో ఎంపీపీ వడ్లమూడి పద్మలత, జడ్పీటిసి బెజవాడ నరేంద్రబాబు, ఏఎంసీ ఛైర్మన్ బెల్లంకొండ నరసింహారావు,సత్యన్నారాయణ, శ్రీనివాసరావు, రామారావు, మైనేని గిరిజ ఉన్నారు.

'వివా'లో సంక్రాంతి వేడుకలు

ప్రజాశక్తి-పెదకాకాని

వివా స్కూల్‌లో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించామని వివా-వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ చిన్నారులు భోగి మంటలు, పొంగలి, గాలిపటాలు, ముత్యాల ముగ్గులు, భోగిపళ్లు, బొమ్మల కొలువులు, సంక్రాంతి పాటలతో ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారని తెలిపారు. సంక్రాంతి విశిష్టతను వివరిస్తూ చిన్నారులు చేసిన నృత్యం అమితంగా ఆకట్టుకుందని వెల్లడించారు. తమ సంస్థలలో కుల, మతాలకు అతీతంగా అన్ని పండుగలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వివా డైరెక్టర్స్ వాసిరెడ్డి అరుణప్రియ, వేదవాణి, కల్నల్ వి.రవిశంకర్, ప్రిన్సిపల్ జోషి పాల్గొన్నారు.

జలతరంగ నాదామృతం 'జలతరంగిణి'

కార్పొరేషన్: జల తరంగిణి కార్యక్రమం ప్రేక్షకులకు జలతరంగ నాదామృతంను అందించిందని డాక్టర్ కె.సూర్యనారాయణ తెలిపారు. శనివారం స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై నాగార్జున సాంస్కృతిక కేంద్రం, నాగార్జున సంగీత నృత్య పాఠశాల ఆధ్వర్యంలో జలతరంగిణి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రఖ్యాత గాయకులు నేమాని సోమయాజులు పంచరత్న కీర్తనలతో అలరించారు. సామజవరగమన కీర్తనలు ఆహుతులను అమితంగా అలరించాయి. కార్యక్రమంలో డాక్టర్ ఎన్.సత్యనారాయణ, ఎం.నరసింహారావు పాల్గొన్నారు.

బిఎన్ఐ సభ్యుల విశిష్ట వేడుకలు

మంగళగిరి రూరల్: 35 సంవత్సరాలుగా ప్రపంచ వ్యాప్తంగా లక్షల మంది సభ్యుల మన్ననలు పొందిన అతి పెద్ద సంస్థ అయిన బిఎన్ఐ వినియోగదారులకి నమ్మకమైన వ్యాపార మిత్రులని పరిచయం చేస్తుందని, ఇందులో భాగంగా విజయవాడ ప్రాంత సభ్యుల మొదటి వేడుకలు "విశిష్ట" కార్యక్రమాన్ని జనవరి 7న నా హాయిలాండ్ లో నిర్వహిస్తున్నట్లు బిఎన్ఐ కార్యనిర్వాహక డైరెక్టర్లు జై దేశాయ్, విశాల్ దేశాయ్‌లు శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. చిన్న, మధ్య, సూక్ష్మ, భారీ తరహా వ్యాపారములు నిర్వహిస్తున్న ఔత్సాహిక వ్యాపారవేత్తలను ఒకే వేదిక పైకి తీసుకొచ్చి, వారి వ్యాపార పురోభివృద్ధికి బిఎన్ఐ దోహదపడుతుందన్నారు. ప్రపంచంలోని పలు ప్రాంత సభ్యులతో వ్యాపారం చేసుకొనే ఆవకాశం బిఎన్ఐ కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఎన్ఐ భారతదేశపు అధిపతి మురళి శ్రీనివాసన్, పలు రాష్ట్రాల 8మంది కార్యనిర్వాహక డైరెక్టర్లు హాజరవుతారని తెలిపారు.

ప్రజాతంత్ర, వామపక్ష పార్టీలతో

ప్రత్యామ్నాయం

(మొదటి పేజీ తరువాయి)



శనివారం ప్రారంభమయ్యాయి. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెవి రాఘవులు, వై.నేతాజి, నాయకులు వి.నాగశివరాణి అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. తొలుత సిపిఎం జెండాను సీనియర్ నాయకులు పోపూరి రామారావు ఆవిష్కరించారు. అనంతరం ప్రారంభ సభలో వి.కృష్ణయ్య మాట్లాడుతూ మోడీ అధికారంలోకి రావటానికి ప్రజలకు ఎన్నో హామీలిచ్చారని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని రెండు లక్షలైనా ఇవ్వలేదని పేర్కొన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీ ఇస్తే వాస్తవంలో ఆత్మహత్యలు, అప్పులు ఎన్నో రెట్లు పెరిగాయని, తెలంగాణలో 3,300 మంది, ఆంధ్రప్రదేశ్‌లో 1400 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు. విదేశాల్లోని రూ.75 లక్షల కోట్ల నల్లధనాన్ని వెలికితీస్తామని చెప్పిన మోడి కనీసం ఒక్క రూపాయి కూడా వెనక్కి తేలేకపోయారన్నారు. పెద్ద నోట్ల రద్దు తర్వాత చిన్న తరహా పరిశ్రమలు మూతపడుతున్నాయని, ఎగుమతులు నిలిచిపోతున్నాయని చెప్పారు. జిఎస్‌టి అమలు అనంతరం 60 శాతం వస్తువుల ధరలు తగ్గుతాయని చెప్పినా ఏ వస్తువు ధరలూ తగ్గలేదన్నారు. పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ల బిల్లును పెట్టలేకపోయారని విమర్శించారు. ప్రజల ప్రయోజనాల కంటే మోడీకి ఆవులపైనే ఎక్కువ ఆసక్తి ఉందని, అవును అడ్డం పెట్టుకుని హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడు తున్నారని విమర్శించారు. వైద్యరంగంలో సాధారణ క్లినిక్‌లు పనిచేయకుండా, కార్పొరేట్ ఆస్పత్రులే పనిచే సేలా కొత్త నిబంధనలు తెస్తున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో బిజెపి, దానికి మద్దతిస్తున్న పార్టీలూ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చంద్రబాబు సైతం కార్పొరేట్ రాజధానిని నిర్మిస్తున్నారని, రేషన్ పంపిణీని రిలయన్స్‌కు అప్పగిస్తున్నారని విమర్శించారు. ఇంటికొక ఉద్యోగం ఇస్తానని హామీని చ్చినా ఊరికి ఒక ఉద్యోగమైనా ఇవ్వలే దని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో టిడిపి ఆగడాలను ఎదుర్కొనే సత్తా సిపిఎంకు మాత్రమే ఉందన్న కృష్ణయ్య ప్రదాన ప్రతిపక్షం వైసిపికి ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. 2019లో అధికారంలోకి వచ్చేదాకా ఆగాలని ప్రజలకు ఆ పార్టీ చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడి సాధించుకోవాలే గాని అధికారం కోసం ఎదురు చూడ్డం సరికాదని చెప్పారు. రాష్ట్రంలో ప్రజాతంత్ర, వామపక్ష పార్టీల ద్వారా ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ముందుగా ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ గేయాలు ఆలపించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు స్వాగతోపన్యాసం చేశారు. సభలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సి.హెచ్.బాబూరావు, డి.రమాదేవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గద్దె చలమయ్య, జొన్నా శివశంకరరావు, వై.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ రాకెట్‌లో కొత్త ట్విస్ట్

(మొదటి పేజీ తరువాయి)

దాత పేరుతో రిజిస్టర్ చేశారు. అందులో దాత ఫోన్ నంబరు కాకుండా రవి ఫోన్ నంబరును నమోదు చేశారు. ఆస్పత్రిలో రావూరి రవి పేరుతో గతేడాది ఆగస్టు 4న వైద్య పరీక్షలు చేయించుకున్నారు. రావూరి రవిని చిగురుపాటి శివనాగేశ్వరరావు అక్క కొడుకుగా హాస్పటల్‌కు పరిచయం చేశారు. మళ్లీ ఆగస్టు 8న కిడ్నీ మ్యాచింగ్ కోసం చిగురుపాటి శివనాగేశ్వరరావుకు రావూరి రవి పేరుతో రిజిస్టరైన వ్యక్తికి హైదరాబాద్‌లోని జూబ్లిహిల్స్ అపోలో హాస్పటల్‌కు కిడ్నీ మ్యాచింగ్ కోసం పరీక్ష చేయించారు. అపోలో హాస్పటల్ నివేదిక ఆగస్టు 10వ తేదీన వచ్చింది. సెప్టెంబరు 9న ప్రభుత్వ అనుమతి కోసం రిక్వెస్ట్ లెటర్ తీసుకున్నారు. కొన్ని వారాల తర్వాత రావూరి రవిగా పిలవబడే వెంకటేశ్వరనాయక్ కిడ్నీ దానానికి అతనితోపాటు తల్లిదండ్రులు అంగీకరించడం లేదని, అతని స్థానంలో దేవరగట్ట గోపి పేరుతో మరొకర్ని తెచ్చారు. అతనూ తమ అక్క కొడుకుగా పరిచయం చేసి వేదాంత హాస్పటల్‌లో పరీక్షల చేయించారు. కమిటీ నుండి అనుమతి పత్రం తెచ్చుకున్నారు. ఇద్దరు దాత ఫోన్ నంబర్లు వేదాంత హాస్పటల్‌లో రిజిస్టర్ చేసేటప్పుడు ఒకే సీరియల్ నంబర్ను ఇచ్చారు. దీన్ని ఆస్పత్రి వర్గాలు గుర్తించలేదు. కొన్ని కారణాలతో వేదాంత హాస్పటల్ ఆపరేషన్‌కు నిరాకరించింది. దీంతో వీరు విజయవాడలోని ఆయుష్ హాస్పటల్‌లో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించుకున్నారు. ఈ వ్యవహారం అంతా సంచలనం కావడంతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఎవరి మెడకు ఉచ్చు బిగించుకుంటుందోనని కేసులోని నిందితులంతా బెంబేలెత్తుతున్నారు.

మా పాత్ర లేదు

వేదాంత హాస్పిటల్ ఎమ్‌డి చింతా రామకృష్ణ.

కిడ్నీ దాత విషయంలో మా పాత్ర లేదు. చిగురుపాటి శివనాగేశ్వరరావు తరపు వారు తప్పుడు సమాచారం ఇచ్చారు. దీనిపై మా వద్ద సాక్ష్యాలు ఉన్నాయి. శివనాగేశ్వరరావు అతని బంధువులు హాస్పటల్ కళ్లుగప్పి తప్పుడు సమాచారంతో మోసం చేశారు. దాతల గుర్తింపు పత్రాలను మార్చడం, తప్పుడు ఫోన్ నంబర్లను ఇవ్వటం, లేని బంధుత్వాన్ని దాతకు ఆపాదించటం, క్రాస్ మ్యాచింగ్ టెస్ట్‌లు చేయటం, డోనార్ల అడ్రస్‌లను తప్పుగా ఇవ్వడం అన్నీ శివనాగేశ్వరరావు తరుపున జరిగినవే.

దోషులపై కఠిన చర్యలు : కోడెల

కిడ్నీ రాకెట్ వ్యవహారం నా దృష్టికి వచ్చింది. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించాం. కొంతమంది ఆర్థిక బలహీనతలను ఆసరాగా చేసుకుని పలుకుబడి కలిగిన దళారులు పేదలకు చెందిన కిడ్నీలను విక్రయిస్తున్నట్లు గతంలోనే అనేక వార్తలు వచ్చాయి. ఈ వ్యవహారంలో ఎంతటివారున్నా ఉపేక్షించం.

'విరాటపర్వం' కన్నులవిందు

ప్రజాశక్తి-తెనాలి





తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ప్రఖ్యా అకాడమీ ఆధ్వర్యంలో సరస్వతి సొసైటీ మ్యూజికల్ అండ్ డ్యాన్స్ వారు విరాటపర్వంలోని మాలిని నృత్యకావ్యాన్ని శనివారం రాత్రి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు పట్టణ రంగస్థల కళాకారుల సంఘం అధ్యక్షులు షేక్ జానీబాషా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ పెండేలా వెంకట్రావు మాట్లాడుతూ కళల కాణాచిలో కళాక్షేత్రం నిర్మాణంతో కళారంగ వైభవం ఖ్యాతి మరింత పెరిగిందన్నారు. కళారంగాన్ని ప్రోత్సాహించే దిశగా తెనాలి పట్టణం ముందంజలో ఉందన్నారు. అనంతరం సూపర్‌స్టార్ కృష్ణ విశిష్ట పురస్కారాన్ని అంతర్జాతీయ నృత్య గురువు వేదాంతం నాగ చలపతిరావు (వెంకు)కు ప్రదానం చేశారు. పురస్కార గ్రహీత నాగ చలపతిరావు మాట్లాడుతూ కూచిపూడి నృత్యాన్ని సంప్రదాయంగా కొనసాగించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. అనంతరం విరాటపర్వంలోని మాలిని నృత్యరూపకం ప్రదర్శించారు. కీచకుడు పాత్రలో వేదాంతం నాగ చలపతిరావు, భరతముని పాత్రలో భాస్కరచారి, ఆయా పాత్రల్లో ప్రేక్షకులను మైమరపించారు.

విసిగి వేసారిన కుష్టు వ్యాధి గ్రస్తులు

పదేళ్ల నుంచి వారికి భూములివ్వని వైనం - అధికారులు, పాలకుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యం - సోమవారం లోపు తమ భూములకు హద్దురాళ్లు చూపించకుంటే తామే ఆ భూములను స్వాధీనం చేసుకుంటామంటున్న బాధితులు





ప్రజాశక్తి - యడ్లపాడు

ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా పదేళ్ళ నుంచి ప్రభుత్వం తమకు కేటాయించిన భూములు అప్పగిస్తారేమోనని వేచి చూశారు. ఎన్నిసార్లు అధికారులకు, పాలకుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదనుకున్నారో ఏమోగానీ ఇంకా తమ సమస్యకు తామే పరిష్కారం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో శనివారం బాధితులు వారి భూములను స్వాధీనం చేసుకున్నారు. బాధితుల వివరాల ప్రకారం.. మండల పరిధిలోని చెంగీస్ఖాన్ పేట పంచాయతీ ఏరియాకు చెందిన లెప్రసీ కాలనీ కుష్టువాధి గ్రస్తుల సహాయార్థం పునావాసం కింద 2009లో అప్పటి ప్రభుత్వం ఒక్కొక్కరికి అర ఎకరం పొలానికి సంబంధి పాసు పుస్తకాలు మంజూరు చేశారు. దశాబ్దం గడిచినప్పటికీ అధికారులు పొజిషన్ చూపించలేదు. విసుగు చెందిన కుష్టువ్యాధి గ్రస్తులు శనివారం సంబంధిత నెంబర్లకు చెందిన భూములలోనికి ప్రవేశించారు. ఈ సందర్భంగా కుష్టువ్యాధి గ్రస్తుల నాయకులు టి.నాగేశ్వరరావు, జి.కృష్ణ, ఆర్‌పి.వల్లి మాట్లాడుతూ సోమవారం లోపు రెవెన్యూ అధికారులు పొలాలకు సంబంధించిన కొలతలు వేసి హద్దురాళ్ల చూపించాలని, లేకపోతే ఆ భూముల్లో ఉన్న జామాయిల్ తోటలను నరికి వేసి మేమే ఎవరికి వారు స్వాధీన పరుచుకుంటామని తెగేసి చెప్పారు.



వాగ్దేవి విద్యార్థికి గోల్డ్ మెడల్

గోల్డ్ మెడల్ సాధించిన వాగ్దేవి విద్యార్థి

ప్రజాశక్తి - నరసరావుపేట

వాగ్దేవి డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి సిహెచ్ ప్రసన్న, మణికుమార్, ఎఎన్‌యు అంతర్ కళాశాల్లో థైక్వాండ్ పోటీలలో రానించి గోల్డ్‌మెడల్ కైవసం చేసుకున్నారని ప్రిన్సిపల్ సుదా సురేష్‌బాబు శనివారం తెలిపారు. చిలకలూరిపేటలో నిర్వహించిన థైక్వాండ్ పోటీలలో మొత్తం 50 మంది పాల్గొనగా మణికుమార్ 63 కేజీల విభాగంలో ఘనత సాధించారని తెలిపారు. గతంలో జిల్లా స్థాయి పోటీలలో రాణించి గోల్డ్‌మెడల్ సాధించగా రాష్ట్ర స్థాయిలో 37వ సీనియర్ థైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలలో రాణించి కాంశ్య పథకం సాధించారని తెలిపారు. ప్రసన్నకుమార్‌ను కళాశాల డైరెక్టర్ కట్ల రామకోటేశ్వరరావు, రాయల శ్రీనివాసరావు, కపిలవాయి రాజేంద్రప్రసాద్, కృష్ణారావు అభినందించారు.

రాష్ట్ర స్థాయి థైక్వాండ్ పోటీలకు ఎంఎంరెడ్డి ఫార్మసీ విద్యార్థి

ప్రజాశక్తి - నరసరావుపేట రూరల్

మండలంలోని పెట్లూరివారిపాలెంలో గల ఎమ్‌రెడ్డి ఫార్మసీ కళాశాల ఫార్మా డి విద్యార్థి వివిఎస్.సంయుక్త పంజాబ్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి థైక్వాండ్ క్రీడలకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తరపున ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి శనివారం తెలిపారు. చిలకలూరిపేట సిఆర్ కళాశాల్లో అంతర్ కళాశాలల విద్యార్థుల మధ్య నిర్వహించిన థైక్వాండ్ పోటీలలో వివిఎస్.సంయుక్త మొదటి స్థానాన్ని సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ విద్యతో పాటు అన్నీ రంగాల్లో విద్యార్థులు ప్రతిభను కనబరచాలన్నారు. ఎంపికైన విద్యార్థినిని కళాశాల అధ్యక్షులు గున్నం చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.



రికార్డులను పరిశీలిస్తున్న హెల్త్ ఆఫీసర్ యాస్మిన్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించిన డిఎమ్ అండ్ హెచ్‌ఒ యాస్మిన్

ప్రజాశక్తి-విజయపురిసౌత్

మండల పరిధిలోని కొప్పునూరు, తాళపల్లి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శనివారం జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ యాస్మిన్ పరిశీలించారు. కొప్పునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలవరీ కేసులను పెంచాలని డాక్టర్ వెంకయ్యకు సూచించారు. అలాగే తాళపల్లి, ఆరోగ్య కేంద్రంలో పారిశుధ్యం మెరుగుపరచాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తాళపల్లి హాస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ కేశాని వెంకటేశ్వర్లు, ఎఎన్ఎమ్ రాజేశ్వరి ఉన్నారు.

ఘనంగా కపిల్ దేవ్ పుట్టినరోజు

ప్రజాశక్తి-విజయపురిసౌత్

మాజీ భారత క్రికెట్ కెప్టెన్ కపిల్ దేవ్ 59వ పుట్టినరోజు వేడుకలను విజయపురిసౌత్‌లోని జింకన మైదానంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కపిల్‌దేవ్ కేక్‌ను బత్తుల మధు కేక్ కట్ చేసి క్రీడాకారులకు పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత క్రికెట్ జట్టు 1983లో వరల్డ్ కప్పు గెలవడంలో కపిల్‌దేవ్ కీలకపాత్ర పోషించారని చరిత్ర సృష్టించారని అన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు వెంకట్రావు, రమేష్, మల్లికార్జునరావు, రామకృష్ణ, శివ, నాగేంద్రబాబు, కిరణ్, రాజు ఉన్నారు.



మైదానంలో కేక్ కట్ చేస్తున్న క్రీడాకారులు

జాతీయస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలకు నందిగం విద్యార్థి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

జాతీయస్థాయి సైన్స్, మ్యాథ్స్ ఎగ్జిబిషన్ పోటీలకు నందిగం విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.సోమనాథ్ శనివారం తెలిపారు. ఈనెల 3,4 తేదీలలో నెల్లూరు సెయింట్‌జాన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల్లో నిర్వహించే రాష్ట్రస్థాయి సైన్స్, మ్యాథ్స్ ఎగ్జిబిషన్‌లలో నందిగామా జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల్లో 9వతరగతి చదువుతున్న ఒరుగంటి శివ కొండిన్య ఉత్తమ ప్రతిభ కనపరిచి దక్షిణ భారత దేశస్థాయి సైన్స్, మ్యాథ్స్ ఎగ్జిబిషన్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 8వతేదీ నుండి 12వ తేదీ వరకు హైదరాబాద్‌లో జాతీయస్థాయిలో జరిగే ప్రదర్శనలో పాల్గొంటాడని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. మ్యాథ్స్ మోడలింగ్‌లో శ్రీనివాస రామనుజన్ అండ్ హిజ్ మ్యాథ్‌మ్యాటికల్ స్పేర్ అను పరిశోధనను ప్రదర్శించారు. శివ కొండిన్యకు గైడ్‌గా వ్యవహరించిన పాఠశాల ఉపాధ్యాయులు ఒరుగంటి శ్రీకాంత్‌ను సర్పంచ్ చెంబేటి శివనాగమల్లేశ్వరి బొల్లయ్య, మాజీ యార్డుచైర్మన్ ఆళ్ల సాంబయ్య, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ అనంత దుర్గ ప్రహ్లాద, పెద్దలు కట్టా శంకరరావు, ఎంపిటిసిలు, ఉపాధ్యాయులు అభినందించారు.



శివ కొండిన్యను అభినందిస్తున్న ఉపాధ్యాయులు, తదితరులు

అంగన్‌వాడీ సెంటర్లను తనిఖీ చేసిన కలెక్టర్

నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం - నిర్వహకులపై చర్యలకు ఆదేశం

ప్రజాశక్తి-వినుకొండ



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శశిధర్

పట్టణంలోని 5,6,7,8 అంగన్‌వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ కోన శశిధర్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. నూజెండ్లలో నిర్వహించే జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన కలెక్టర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో గల అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఒక్కొక్క కేంద్రంలో 30 మంది పిల్లలు ఉండాల్సి ఉండగా, 5, 6గురు మాత్రమే ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా కేంద్రాల్లోని పిల్లల హాజరు పుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించి, పిల్లల శాతం తక్కువగా ఉండడమేమిటని ప్రశ్నించారు. మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారా? లేదా? అంటూ ఆరా తీశారు. కోడి గుడ్డును పరిశీలించిన ఆయన పిల్లలకు ఇస్తున్న ఆహార పదార్థా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో రిజిస్టర్ ప్రకారం పిల్లలు లేక పోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. సెంటర్ల నిర్వాహకులపై తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.



మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్ మూర్తిరావు ఖోకలే

ముగిసిన ఈశ్వర్ పెస్ట్ జాతీయ సదస్సు

ప్రజాశక్తి - నరసరావుపేట రూరల్

ఈశ్వరి ఇంజనీరింగ్ కళాశాల్లో నిర్వహించిన రెండు రోజుల జాతీయ స్థాయి సదస్సు శనివారంతో ముగిసిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మూర్తిరావు ఖోకలే తెలిపారు. ఈ సదస్సులో వివిధ ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన సుమారు 400 మంది విద్యార్థులు జాతీయ స్థాయి సాంకేతిక పేపర్ ప్రజెంటేషన్‌లో పాల్గొన్నారని తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా కె.యూనివర్సిటీ, డైరెక్టర్ వై.హనుమంతరావు పాల్గొని ప్రశంగిస్తూ విద్యార్థులకు ఇటువంటి సదస్సుల వల్ల కొత్త అంశాల గురించి అవగాహన పెంచుకోవడానికి దోహద పడతాయని, టెక్నిలక్ నాలెడ్జితో పాటు మానవతా విలువలను పెంచుకోవడానికి ఉపయోగ పడతాయన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ షేక్ మీరావలి, డైరెక్టర్ మస్తాన్ షరీఫ్, విద్యార్థులు, అధ్యాపకులు, కరస్పాండెంట్ కరీం మోహిద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి
గుంటూరు
ఆదివారం
7 జనవరి 2018

ఉత్సాహంగా ప్రారంభమైన

సిపిఎం జిల్లా మహాసభలు



కార్యదర్శి నివేదికను ప్రవేశపెడుతున్న జిల్లా కార్యదర్శి పాశం రామారావు, వేదికపై రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి కృష్ణయ్య, బాబూరావు తదితరులు

అమర వీరులకు ఘన నివాళి




సింహాద్రి శివారెడ్డి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబూరావు, సీనియర్ నాయకులు పోపూరి రామారావు





ప్రజానాట్య మండలి కళాకారుల గేయాలాపన



జిల్లా మహాసభలకు హాజరైన ప్రతినిధులు

ప్రజాశక్తి-గుంటూరు

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) జిల్లా 23వ మహాసభలు శనివారం ఉత్సాహ పూరితంగా ప్రారంభమయ్యాయి. స్థానిక బస్టాండ్ సమీపంలోని గడ్డిపాటి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న మహాసభల ప్రాంగణానికి జిల్లా ఉద్యమ నిర్మాత సింహాద్రి శివారెడ్డి నగర్‌గా నామకరణం చేశారు. సభకు జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రతినిధులు హాజరై చర్చల్లో పాల్గొన్నారు. తొలుత సిపిఎం పతాకాన్ని సీనియర్ నాయకులు పోపూరి రామారావు ఆవిష్కరించారు. అనంతరం అమరజీవి శివారెడ్డి చిత్రపటానికి, అమరవీరుల స్థూపానికి పోపూరి రామారావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.కృష్ణయ్య, సిహెచ్ బాబూరావు, జిల్లా కార్యదర్శి పాశం రామారావు, మహాసభ ప్రతినిధులు నివాళులర్పించారు. రాష్ట్ర కేంద్రం నుండి వి.కృష్ణయ్య, వై.వెంకటేశ్వరరావు, సిహెచ్ బాబూరావు, డి.రమాదేవి అతిథులుగా హాజరయ్యారు.

మహాసభల నిర్వహణకు 4 కమిటీలు

రెండ్రోజుల పాటు మహాసభల నిర్వహణ కోసం నాలుగు కమిటీలను మహాసభ ప్రతినిధులు ఎన్నుకున్నారు.

అధ్యక్ష వర్గం : జెవి రాఘవులు, వై.నేతాజి, వి.నాగశివరాణి.

అర్హతా పత్రాల పరిశీలన కమిటీ : వై.రాధాకృష్ణ, ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, బైరగాని శ్రీనివాస్, టి.కృష్ణమోహన్.

తీర్మానాల కమిటీ : గద్దె చలమయ్య, జొన్నా శివశంకర్, ఎన్.భావన్నారాయణ

మినిట్స్ కమిటీ : ఈమని అప్పారావు, గుంటూరు విజయ్‌కుమార్, కాకుమాను నాగేశ్వరరావు, బి.లక్ష్మణరావు.

త్యాగధనులకు మహాసభ సంతాపం



సంతాప తీర్మానం ప్రవేశపెడుతున్న అప్పారావు

జిల్లా సీనియర్ నాయకులు సింహాద్రి శివారెడ్డి, ఫైడల్ క్యాస్ట్రో, సుకుమల్ సేన్, సుదీప్ దత్తా భౌమిక్, సమీర్‌దేవ్ సర్కార్, వివి దక్షిణామూర్తి, ప్రీతం కౌర్, పర్సా సత్యన్నారాయ ణ, అల్లూరి సత్యన్నారాయణ, జావెద్ ఆలం, గౌరీలంకేశ్, కాంతి బిస్వాస్, నూరుల్ హుడా, ఎబి బర్ధన్, మహ్మద్ అలీ, టి.రామకృష్ణ, నాగళ్ల రాజేశ్వరమ్మ, డి.రామిరెడ్డి, నర్రా రాఘవరెడ్డి, టిపి భానురాజు, ఆర్‌ఎ వాసు, దూబగుంట రోశమ్మ, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, కె.బాలచందర్, దాశరధి రంగాచార్యులు, ఎంఎస్ విశ్వనాథం, డాక్టర్ సి.నారాయణరెడ్డి, దాసరి నారాయణరావు, అక్కినేని నాగేశ్వరరావు, మద్దుకూరి సత్య, జి.రామకృష్ణ, మొవ్వా వెంకట్రావు, పోలిశెట్టి కోటేశ్వరరావు, చప్పిడి యాకోబు, తోటా శ్రీనివాసరావు, షంషేర్‌ఖాన్, నర్సరాజు, కొత్త సుబ్బారావు, మాణిక్యరావు, అప్పికట్ల శ్రీనివాసరావు, ఆర్ధల సూర్యనారాయణ, జిల్లాలో వివిధ ప్రాంతాల్లో మృతి చెందిన పార్టీ సభ్యులు, కార్యకర్తలకు మహాసభ సంతాపం ప్రకటించింది.

ప్రజానాట్యమండలి కళాకారుల గేయాలాపన

మహాసభలో ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన విప్లవ, అభ్యుదయ, కార్మిక, గీతాలు ఆకట్టుకున్నాయి. వివిధ సామాజిక అంశాలపై ఆలపించిన గేయాలు ఆలోచింపజేశాయి. సింహాద్రి శివారెడ్డి, అమర వీరులకు శ్రద్ధాంజలి గీతాలు స్ఫూర్తినిచ్చాయి. ప్రజానాట్యమండలి జిల్లా పివి రమణ, సుబ్బారావు, పెద్దిరాజు, ప్రసాద్, కిన్నర్, ప్రసన్న, లెనినా, డి.నాగేశ్వరరావు తదితరులు గేయాలు ఆలపించారు.

విస్తృత పోరాటాలు చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ప్రతినిధుల సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు గత మహాసభ నుండి మూడేళ్ల కాలంలో జిల్లాలో చేపట్టిన ఉద్యమాలు, అనుభవాలతో కూడిన కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో ఇటీవల జిల్లాలో అన్ని రంగాల్లో మార్పులు చోటు చేసుకున్నాయని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయంలో యంత్రాల వినియోగం, రియల్ ఎస్టేట్ తదితర కారణాలతో సాగుభూమి విస్తీర్ణం తగ్గిందని, ఫలితంగా వ్యవసాయ కార్మికులు ఉపాధి కోల్పోయరని పేర్కొన్నారు. గ్రామీణ కార్మివర్గం రూపొందుతోందని, పట్టణీకరణ పెరుగుతోందని చెప్పారు. భూముల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. పేద, ధనిక తారతమ్యం పెరగటంతో గ్రామాల్లో పేదలపై పెత్తందార్ల ఆధిపత్యం పెరిగిందని చెప్పారు. రాజధాని వేల ఎకరాలు సేకరించిన ఫలితంగా ఆయా భూములపై ఆధారపడిన వారు ఉపాధి కోల్పోయరని వివరించారు. అధికార పార్టీ నేతలు, ప్రజాప్రతినిధుల వ్యవహార శైలి, ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో అసంతృప్తి నెలకొన్నదని పేర్కొన్నారు. ఈ కాలంలో జిల్లాలో పలు ప్రాంతాల్లో వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ నికరంగా పనిచేసిందని, అనేక సమస్యల పరిష్కారంలో విజయం సాధించిందని వివరించారు. చిలకలూరిపేట నియోజక వర్గంలో అనేక గ్రామాల్లో చేపట్టిన సర్వే, నిర్వహించిన పోరాటాలు కొత్త అనుభవాలను ఇచ్చిందన్నారు. అక్కడ టిడిపి నాయకులు నీరు-చెట్టు పేరుతో దళితులు సాగు చేసుకుంటున్న భూములే లక్ష్యంగా చేపట్టిన చెరువుల తవ్వకాన్ని అనేక గ్రామాల్లో అడ్డుకోగలిగామన్నారు. జిల్లాలోనూ పలు గ్రామాల్లో చెరువుల తవ్వకాన్ని అడ్డుకోవటానికి ఆందోళనలు చేసినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం నీరు చెట్టు పేరుతో అత్యంత దుర్మారంగా వ్యవహరించిందని, గుంటూరు నగరం, జిల్లా వ్యాప్తంగా మద్యం వ్యతిరేక ఉద్యమాల ఫలితంగా మద్యం షాపుల ఏర్పాటును అడ్డుకున్నామని వివరించారు. రానున్న కాలంలో ప్రజాపునాది పెంచుకోవటానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల ఫలితంగా సమస్యలు పెరుగుతున్న యన్న రామారావు 'ప్రజల వద్దకు వెళదాం- ప్రజా సమస్యలపై ఉద్యమిద్దాం' అనే లక్ష్యంతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

ఉద్యమాలను ఏకతాటిపైకి తేవాలి



సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి

అణచివేతకు గురవుతున్న దళితులు, గిరిజనులు, మహిళల హక్కుల రక్షణకు సిపిఎం దిక్సూచిగా ఉండాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా మహాసభలో ఆమె మాట్లాడుతూ పాలక వర్గాలు ఇటీవల దళితులు, మైనార్టీలపై పెద్ద ఎత్తున దాడులకు తెగబడుతున్నాయని, ఆయా సామాజిక తరగతుల నుండి ప్రతిఘటనా అదే స్థాయిలో ఉందని తెలిపారు. ప్రభుత్వాల విధానాలపై యువతలో తీవ్ర ఆగ్రహం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన మద్యం వ్యతిరేక ఉద్యమాల్లో ఊహించని విధంగా మహిళలు పాల్గొన్నారని, గుంటూరు జిల్లాతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 500 ప్రాంతాల్లో మద్యం షాపుల ఏర్పాటును నిరశిస్తూ రోడ్లపైకి వచ్చారని చెప్పారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు అనేక బెదిరింపులు వచ్చినా ధైర్యంగా ఎదుర్కొని నిలిచారన్నారు. మహిళలపై కుటుంబ హింస, లైంగిక దాడులు పెరిగాయన్న రమాదేవి ఆయా సామాజిక తరగతుల ఉద్యమాలను ఏకతాటికపైకి తేవాలని, వామపక్ష ప్రజాతంత్ర సంఘటన ఏర్పాటు కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. ముస్లిములతో కనీసం చర్చించకుండా కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా ట్రిపుల్ తలాక్ బిల్లు ప్రవేశపెట్టడాన్ని తప్పుబట్టారు. సంస్కరణల తర్వాత సమాజంలో నెలకొన్న నేను భావన స్థానంలో మనం అనే భావనను పెంపొందించాలని, ఐక్య ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఉద్ఘాటించారు.

బలవంతపు భూసేకరణ ఆపాలి



తీర్మానాన్ని ప్రవేశపెడుతున్న జొన్నా శివశంకరరావు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పేరుతో సారవంతమైన భూములను రైతుల నుండి సేకరించి బడా కార్పోరేట్లకు కట్టబెడుతుందని జిల్లాలో బలవంతపు భూ సేకరణ నిలిపివేయాలని జిల్లా కమిటీ తీర్మానించింది. భూ సేకరణ నిలిపివేయాలని కోరుతూ సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జొన్నా శివశంకరరావు తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. శివశంకరావు మాట్లాడుతూ రాష్ట్రంలో 15లక్షల ఎకరాల భూ బ్యాంక్ ఏర్పాటు చేస్తుందని 2013 భూసేకరణ చట్టంలో మార్పులు చేసి ప్రభుత్వం పేద రైతుల భూములను గుంజుకునే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. అవసరానికి మించి భూములను సేకరించి బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించకుండా, సేకరించిన భూమిలో రైతులకు 25శాతం ఇచ్చి, 75శాతం భూమితో ప్రభుత్వం వ్యాపారం చేస్తుందని చెప్పారు. భూమిపై ఆధారపడిన వారు రోడ్డున పడుతున్నారని పేదలు సాగు చేస్తున్న అసైన్డ్ భూములను తీసుకుని అడవులను నష్టపరిచి పర్యావరణానికి హాని తలబెడుతున్నారని తెలిపారు.తక్షణం బలవంతపు భూ సేకరణ నిలిపివేయాలని, బలవంతపు భూసేకరణ ఆపాలని, భూ బ్యాంక్ విధానానికి స్వస్తి చెప్పాలని, సేకరించిన భూములలో పరిశ్రమల నిర్మాణం చేయకుంటే తిరిగి ఆభూములను రైతులకు అప్పగించాలని, 2013 భూసేకరణ చట్టాన్ని రాష్ట్రపతి ఆమోదించకూడదని సమావేశం తీర్మానించింది.

రాజధానితో జిల్లాకు ఒరిగింది శూన్యం

జిల్లా సమగ్రాభివృద్ధిపై తీర్మానం ఆమోదం



తీర్మానాన్ని ప్రవేశపెడుతున్న కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లా సమగ్రాభివృద్ధిపై సిపిఎం జిల్లా మహాసభలో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాజధాని వల్ల గుంటూరుకు వనగూరిన ప్రయోజనం ఏమీ లేదన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి అంతా ఒకే చోట కేంద్రీకరణ జరగకుండా వికేంద్రీకరణ జరగాలని ఆయన కోరారు. వృద్ధిరేటు ఒక్కటే అభివృద్ధికి ప్రమాణికం కాదన్నారు. మానవ అభివృద్ధికి ప్రభుత్వం విస్తృత చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పల్నాడు ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడి ఉందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకూ 94 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని చెప్పారు. వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని,ధరల స్థిరీకరణ నిధి కల్పించాలని కోరారు. జిల్లాలో సాగుదారుల్లో 70 శాతం మంది కౌలు రైతులు ఉన్నారని చెప్పారు. వ్యవసాయ రుణాలు కింద రూ.1900 కోట్లు ఇవ్వగా ఇప్పటి వరకూ కేవలం కౌలు రైతులకు కేవలం రూ.16 కోట్లు మాత్రమే ఇచ్చారని తెలిపారు. పల్నాడులో వరికపూడిశల,అనుపు ఎత్తిపోతల పథకాలు ప్రారంభించడం ద్వారా 35 వేల ఎకరాలను సాగులోకి తేవచ్చునన్నారు. నాగార్జున సాగర్ ఆయకట్టులో నీరు ఉన్నా ఈ ఏడాది వరిసాగుకు అవకాశం ఇవ్వలేదన్నారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి జరగడం లేదన్నారు. స్పిన్నింగ్ మిల్లులు ఉన్నా స్థానికులకు ఉద్యోగాలు లేవన్నారు. దుర్గి మిర్చి యార్డు ఇంత వరకూ ప్రారంభించలేదన్నారు. పల్నాడులో 10 వేల ఎకరాలను తీసుకుని ఇంత వరకూ సిమెంట్ ఫ్యాక్టరీలు పెడతామని చెప్పి ఇంత వరకూ పెట్టలేదన్నారు.పల్నాడులో సోలార్ పరికరాల తయారీ పరిశ్రమ పెడతామని చెప్పి అనంతపు రం జిల్లాకు తరలించారని తెలిపారు. డెల్టాలో దళితులు కూడా అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని అన్నారు. లక్ష్మణరావు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించింది.

జీవిత గమనం... ఉద్యమ పథం...

అత్యంత ఉత్సాహ పూరిత వాతావరణంలో సిపిఎం గుంటూరు జిల్లా 23 వ మహాసభలు గుంటూరు నగరం గడ్డిపాటి కళ్యాణమండపం (శివారెడ్డినగర్)లో ప్రారంభం అయ్యాయి. సమ సమాజ ఆశయ లక్ష్యంగా సాగుతున్న ఉద్యమ పథంలో జీవన గమనం సాగిస్తున్న అన్నదమ్ములు, తండ్రీ కొడుకులు, అక్కా, చెల్లెళ్లు ఉద్యమాభివృద్ధికి కుటుంబాలతో కుటుంబాలే మమేకమయ్యాయి. విద్యార్థి సంఘం నుండి కొందరు, ఉద్యమ రంగం నుండి మరికొందరు... వారిలో జీవిత సహచరులూ భాగస్వాములే. (జిల్లా మహాసభలకు ప్రతినిధులుగా, రాష్ట్ర స్థాయి నాయకులుగా హాజరయ్యారు.)

ఉద్యమ సహచరుల గురించి ఈ వారం లైఫ్‌స్టైల్‌లో...

లైఫ్‌స్టైల్



కె.హరికిషోర్ - నిర్మల, బి.కోటేశ్వరి, సింహాద్రి నిర్మల




ఈమని అప్పారావు-పద్మ, ఈమని లెనిన్‌బాబు, ఈమని రామారావు



పి. నరసింహారావు - డి. రమాదేవి




పాశం రామారావు - సుధాకిరణ్



గద్దె చలమయ్య - ఉమశ్రీ



వై నేతాజి - రమణ



దొంతిరెడ్డి వెంకటరెడ్డి - శ్రీనివాసకుమారి



కె ఉమామహేశ్వరరావు - ధనలక్ష్మి




గుంటూరు విజయ్‌కుమార్ - మల్లీశ్వరి



ఎస్. ఆంజనేయనాయక్ - దుర్గాబాయి



బూరుగ వెంకటేశ్వరరావు - సరస్వతి



గంజిమాల రవిబాబు - ఎలిశమ్మ



వల్లభాపురం సాంబశివరావు-వీరమ్మ

ప్రతినిధుల్లో ఒక భాగం





ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్

హస్తకళలను కాపాడుకోవాలి

ఎంఎల్ఎ డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్

ప్రజాశక్తి-అమరావతి

హస్తకళలు క్రమేపీ కనుమరుగవుతున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పెదకూరపాడు శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. అమరావతి సంక్రాంతి జీవన వారసత్వ సంబరాల్లో భాగంగా అమరావతి వారసత్వ కేంద్రంలో ఏర్పాటుచేసిన లేపాక్షి హస్తకళా ప్రదర్శనను ఎమ్మెల్యే శ్రీధర్ శనివారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అమరావతి ఘనమైన చారిత్రక నగరంగా అభివృద్ధి వైపు పయనించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గత మూడున్నర సంవత్సరాల క్రితం ఉన్న అమరావతి ఇప్పుడున్న అమరావతికి అభివృద్ధిలో ఎంతో పురోభివృద్ధి సాధించిందన్నారు.. కేంద్రప్రభుత్వం వారసత్వ నగరంగా అమరావతిని ప్రకటించినప్పటి నుంచి అమరావతిలో అభివృద్ధి కార్యక్రమాలు మరింతగా ఊపందుకున్నాయన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు స్థానికులు కూడా పూర్తిగా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి నిరోధకులపై కఠినంగా ఉండాల్సి వస్తుందని ఆయన తెలిపారు. వారసత్వ అభివృద్ధి సలహాదారు గల్లా అమరేశ్వర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మా అమరావతి నా వారసత్వ సంపద అనుకోవాలన్నారు. అప్పుడే అమరావతి వారసత్వ సంపదను పరిరక్షించుకోవచ్చున్నారు. పది రోజులపాటు జరిగే ఈహస్తకళల ప్రదర్శనను ప్రతి ఒక్కరూ తిలకించి హస్తకళలను ఆదరించాలని తెలిపారు. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ ప్రొఫెసర్ మీనాక్షిజైన్‌ను అమరావతిపై రూపొందించిన డాక్యుమెంటరీని ఎమ్మెల్యేకు సూచించారు. ఈకార్యక్రమంలో లేపాక్షి హస్తకళల ఎంపోరియం మేనేజర్ జి సుబ్బారావు, మండల టిడిపి బలరామ్, జాని, విష్ణు పాల్గొన్నారు. హస్తకళల ప్రదర్శన సందర్భంగా స్టాల్స్‌ను ఏర్పాటుచేశారు.



సుందరయ్యనగర్‌లో మాట్లాడుతున్న కొట్టే కరుణాకరరావు

ఆటల పోటీలను జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - తాడేపల్లి

సంక్రాంతి ఆటల పోటీలు జయప్రదం చేయాలని కోరుతూ సుందరయ్యనగర్, మహానాడు ప్రాంతాల్లో ప్రజాసంఘాల నాయకులు శనివారం బైకుర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా యువతి యువకులు చెడు వ్యసనాలవైపు వెళ్ళకుండా ప్రతియేటా నిర్ణయించినట్లుగానే ఈ ఏడాది కూడా సుందరయ్యనగర్‌లో పెద్దఎత్తున సంక్రాంతి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలోలాగే ప్రజలు అన్నివిధాలా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జగ్గన్న, నారిన నాగేశ్వరరావు, చింతల కొండ, కొట్టే కరుణాకరరావు, కె.కొండబాబు, పవన్‌కళ్యాణ్, ఎన్.చంద్రశేఖర్, దొడ్డిపాటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్‌ట్రిబ్యునల్ ఉత్తర్వులకు విరుద్ధంగా

పాలవాగును ఎందుకు పూడ్చారు?

- పోలీసులతో సభలు నిర్వహించడమేమిటి?
- కన్సల్టేషన్ వర్క్‌షాప్‌లో రైతుల ఆగ్రహం
- దద్దరిల్లిన మందడం సిఆర్‌డిఎ కార్యాలయం



కుర్చీలు లేక గోడపై కూర్చున్న మహిళలు



సమావేశ హాలులో సిఐతో రైతుల వాగ్వివాదం

ప్రజాశక్తి-తుళ్ళూరు

గ్రీన్‌ట్రిబ్యునల్ ఆదేశాలు అమలును తుంగలో తొక్కి నేడు పాలవాగును ఎందుకు పూడ్చారంటూ రైతులు సిఆర్‌డిఎ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం రాజధాని ప్రాంతం, తుళ్ళూరు మండలంలోని మందడం సిఆర్‌డిఎ కార్యాలయంలో కన్సల్టేషన్ వర్క్షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు రైతులు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా వాగుల ముంపు వలన పంటలు నష్టపోయామని, అప్పుడు పట్టించుకోని ప్రభుత్వం ఇప్పుడు ఎవరికోసం వాగుల అభివృద్ధికి పూనుకుంటున్నారంటూ ప్రశ్నించారు. పాలవాగును ఎందుకు పూడ్చారో ముందు చెప్పాలంటూ రైతులు పట్టుబట్టారు. వాగుల యథాతథ స్థితిని కొనసాగించాలన్న గ్రీన్ ట్రిబ్యునల్ ఉత్తర్వులను అమలు చేస్తున్నారా లేదో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచబ్యాంకు బృందం వస్తోందని, రెండు గ్రామాల్లో సభలుంటాయని చెప్పి ఇప్పుడు నాలుగు గ్రామాలంటున్నారేమిటని సిఆర్‌డిఎ స్ట్రేటజీ డైరెక్టర్ జెఎస్‌ఆర్‌కె శాస్త్రిని ప్రశ్నించారు. సమావేశంలో రైతుల అభిప్రాయాలను మినిట్స్‌బుక్ రాయాలని పట్టుబట్టారు. దీనికి అధికారులు అంగీకరించలేదు. దీంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. అరుపులు, కేకలతో సభలో గందరగోళం ఏర్పడింది. దీంతో తుళ్ళూరు సిఐ యు.సుధాకరరావు కార్యాలయంలోకి రావడంతో, సిఐ బయటకు వెళితేనే తాముంటామని రైతులు తేల్చి చెప్పడంతో ఆయన బయటకి పోయాడు. అనంతరం వివిధ అంశాలపై వాడివేడిగా చర్చ జరిగింది.


ప్రస్తుత సమావేశాలకు ప్రపంచ బ్యాంకు బృందం రాలేదని, వివిధ ఎన్జీవోల ప్రతినిధులు సభల నిర్వహణకు సంబందించిన అంశాలను ప్రపంచబ్యాంకుకు నివేదిస్తారని శాస్త్రి చెప్పారు. అలాగే రాజధాని ప్రాంతంలో కొండవీటివాగు, పాలవాగు వరద నియంత్రణకు అన్ని చర్చలు తీసుకుం టామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వరద నియంత్రణ చర్యలవల్ల 96 కుటుంబా లు ప్రభావితమవుతున్నాయని, వారి అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఈ సభ ఏర్పాటు చేశామన్నారు. దీంతో మరోసారి గందరగోళం నెలకొంది. 'అసలు వరద ప్రభావిత కుటుంబాలను పిలవకుండా సభకు రావాలని మాకెందుకు నోటీసులు పంపార'ంటూ రైతులు ప్రశ్నించారు. రైతులు కూర్చోవడానికి కనీసం కుర్చీలు కూడా ఏర్పాటు చేయకపోవడంపై 'రైతులు పిచ్చివాళ్లలా కనపడుతున్నారా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

భూముల ధరలపై ప్రలోభాలకు గురిచేస్తున్నారు. ఉడా అప్రూవల్ ఇచ్చిన భూములకు కూడా ఎన్‌ఒసి కావాలంటూ అధికారులు వేదిస్తున్నారు. మంగళగిరి మండలం నవులూరుకు చెందిన రైతు బిఎన్‌వి ప్రసాద్ అనే రైతు వాపోయాడు. పెనుమాకకు చెందిన రైతు మేకా వెంకటరెడ్డి మాట్లాడుతూ లింగాయపాలెంలో తనకున్న పొలాన్ని ల్యాండుపూలింగ్‌లో ఇవ్వలేదని, ఈ కారణంతో విద్యుత్ మోటారుకు కరెంటు సరఫరాను నిలిపివేశారని మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో సిఆర్‌డిఎ డిప్యూటీ కలెక్టర్ కెఈ సాదన, ప్లానింగ్ విభాగం ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ గణేష్‌బాబు, ప్రపంచబ్యాంకు సమన్వయ కర్త డాక్టర్ కీర్తి, భానూప్రసాద్, నరేష్‌కుమార్ పాల్గొన్నారు.

పాలేకర్ వ్యాఖ్యలతో ఇరకాటంలో ప్రభుత్వం

- శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికార్లపై అనుచిత వ్యాఖ్యలు
- అధికారుల్లో పెరుగుతున్న అసంతృప్తి
- ప్రకృతి వ్యవసాయ నామ సంవత్సరంగా ప్రకటించి ఇబ్బందుల్లో పడ్డ సిఎం చంద్రబాబు
- పాలేకర్ తీరు సరికాదన్న స్పీకర్ కోడెల



ప్రకృతి వ్యవసాయంపై శిక్షణిస్తున్న పాలేకర్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రకృతి వ్యవసాయం శ్రేయోదాయకమని 2018ని ప్రకృతి వ్యవసాయ నామ సంవత్సరంగా ప్రకటిస్తున్నట్లు సిఎం చంద్రబాబు ప్రకటించిన నేపథ్యంలో సుభాష్ పాలేకర్ చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వాన్ని తీవ్ర ఇరకాటంలోకి నెట్టాయి. భవిష్యత్తులో వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు అవసరం లేదని, వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఎత్తివేయాలని పాలేకర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర ప్రకంపనాలు సృష్టించాయి. దీనిపై శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికార్లు మండిపడుతున్నారు. శాస్త్రీయత లేని ప్రకృతి వ్యవసాయానికి ఊతం ఇవ్వటం వల్లే పాలేకర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తు న్నారని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సేంద్రీయ వ్యవసాయాన్ని తప్పుబట్టడంపై రైతులు, అధికారుల్లోనూ గందరగోళం ఏర్పడింది. హైబ్రీడ్ విత్తనాలతో గతంలో కంటే వివిధ రకాల పంటలను భారీగా దిగుబడులు సాధిస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాలనూ తట్టుకుని రైతులు వ్యవసాయంలో నిమగ్నమవుతున్నారు. సేంద్రీయ ఎరువులను వాడాలని ఒకవైపు ప్రభుత్వం ప్రోత్సహిస్తుంటే మరోవైపు సేంద్రీయ వ్యవసాయం మంచిది కాదని, వాటిలో వాడే వానపాములు అసలైన వానపాములు కాదని, క్రిమికీటకాలతో కూడుకున్నదని చెప్పటం ద్వారా ప్రభుత్వ విధానాలనూ పాలేకర్ తప్పుబట్టినట్లయింది. గుంటూరు సమీపంలోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా తొమ్మిది రోజుల పాటు ప్రకృతి వ్యవసాయంపై ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరానికి ప్రభుత్వం యంత్రాంగం మొత్తం మోకరిల్లి పదికోట్లు కేటాయించి సుభాష్ పాలేకర్‌కు విస్తృత ప్రచారం కల్పించిం ది. కాని పాలేకర్ మొత్తం గా వ్యవసాయ శాస్త్రవేత్తలను, వ్యవసాయ కళాశాలలను, విశ్వవిద్యాలయాల పనితీరునూ విమర్శించటం తీవ్ర దుమారం చెలరేగుతోంది. వ్యవసాయ శాస్త్రవేత్తలు తమ పరిశోధనల ద్వారా రైతులకు మేలు ఒనగూరినట్లు నిరూపించగలరా అని పాలేకర్ సవాల్ విసిరారు. హైబ్రీడ్ విత్తనాల వల్ల అధిక దిగుబడులు వచ్చినట్లు నిరూపిస్తారా అంటూ ప్రశ్నించారు

పాలేకర్ చౌకబారు విమర్శలు మానుకోవాలి

ఎన్జీరంగా వ్యవసాయ విద్యాలయ అధ్యాపకుల సంఘం



వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అత్యవసరంగా సమావేశమైన అధ్యాపక సంఘం నాయకులు

ప్రకృతి వ్యవసాయంతోనే అంతా మేలు జరిగిపోయినట్లుగా సుభాష్ పాలేకర్ భావించటం తగదని ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విద్యాలయ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు టి.శ్రీనివాస్, కార్యదర్శి జి.రామచంద్రరావు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా లాంలోని విశ్వవిద్యాలయంలో అత్యవసరంగా సమావేశమైన అధ్యాపకులు ఈ మేరకు పాలేకర్ వ్యాఖ్యలను ఖండించారు. వ్యవసాయప విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలు, కళాశాలలు వల్ల రైతులకు ప్రయోజనం లేదని, వాటిని మూసేయాలని పాలేకర్ వ్యాఖ్యానించడం తమను దిగ్భ్రాంతి, అసహనానికి గురి చేసిందన్నారు. పాలేకర్‌కు ఏం కావాలని ప్రశ్నించిన వారు ఆయనేం సాధించటానికి ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండు చేశారు. వ్యవసాయంలో ప్రకృతి వ్యవసాయం ఒక భాగమేగాని మొత్తం ఈ విధానంలో మేలు జరుగుతుందని చెప్పటం హాస్యాస్పదమన్నారు. రైతులకు మేలు చేయాల్సిన వ్యక్తి శాస్త్రవేత్తలపైన, అధ్యాపకులపైన విమర్శలు చేయటం తగదన్నారు. ఇటువంటి చర్యలవల్ల ప్రకృతి వ్యవసాయం రైతుల్లో ప్రాచుర్యం పొందదన్నారు. ఇటువంటి చౌకబారు వ్యాఖ్యలను చేయవద్దని, ఈ వ్యాఖ్యలను తాము నిరసిస్తున్నామని చెప్పారు.

అన్ని రంగాల్లో కృష్ణాజిల్లా అగ్రగామి : యనమల



ప్రజాశక్తి - మచిలీపట్నం

అన్ని రంగాల్లో అగ్రగామి కృష్ణాజిల్లా అని రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. స్థానిక 19వ వార్డు ప్రభుత్వ రాంజీ హైస్కూల్ ఆవరణలోనిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడంలో వ్యవసాయరంగం వృద్ధిలో నెంబర్‌వన్ స్థానంలో ఉందని అన్నారు. జిల్లాను నెంబర్‌వన్ స్థానంలో నిలపడానికి కృషిచేసిన కలెక్టర్ బి.లక్ష్మీకాంతంను మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ ప్రాంత అభివృద్ధికి ముడ ఏర్పాటుతో పాటు త్వరలో పోర్టు పనులు ప్రారంభం కావడం పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఆనాడు కీర్తిశేషులు ఎన్‌టిఆర్ మహిళలకు రాజకీయాల్లో మొట్టమొదటిసారిగా రిజర్వేషన్లు కల్పించడంతో నేడు మహిళలు జిల్లా, మండల పరిషత్ చైర్మన్లు, అధ్యక్షులు, జడ్‌పిటిసిలు, సర్పంచ్‌లుగా ఎన్నిక అవుతున్నారన్నారు. గత ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా సంఘాలకు రూ.10 వేల కోట్ల రుణమాఫీ చేశామన్నారు. దీనిలో రూ.7300 కోట్లు డ్వాక్రా సంఘాలకు పంపిణీచేయగా రూ.700 కోట్లు వడ్డీ నిమిత్తం ఇవ్వనున్నామన్నారు. మరో రూ.2000 కోట్లు త్వరలో డ్వాక్రా సంఘాలకు అందించనున్నట్లు తెలిపారు. జనాభాలో 50 శాతం ఉన్న మహిళలందరూ సంపాదనపరులు కావాలని ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు. రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మార్చిలో బందరు పోర్టు నిర్మాణ పనులు ప్రారంభమౌతాయని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ బందరు నియోజకవర్గంలో 2.60 లక్షల జనాభాలో పది శాతం మంది 24 వేల మందికి పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. గృహనిర్మాణానికి సంబంధించి 2200 గృహాలు నిర్మించామని, పట్టణంలో 50 ఎకరాల్లో జీప్లస్-3 తరహాలో 6400 ఇళ్లకు భూమిపూజ చేయనున్నట్లు తెలిపారు. హిజ్రాలను ప్రత్యేకంగా గుర్తించి పింఛన్లు, ఇళ్లస్థలాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి క్యాబినెట్‌లో ప్రకటించారన్నారు. పార్లమెంటు సభ్యులు కొనకళ్ల నారాయణరావు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మాట్లాడారు. తొలుత మంత్రులు కొల్లు రవీంద్ర, దేవినేని ఉమామహేశ్వరరావు, ఎంపి కొనకళ్ల నారాయణరావు రాంజీరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, జాయింట్ కలెక్టర్ కె.విజయ, మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, ఎఎంసి చైర్మన్ చిలంకుర్తి సుబ్రహ్మణ్యం, పార్టీ నాయకులు కొనకళ్ల జగన్నాథరావు, మాజీ ఎమ్మెల్యే బూరగడ్డ వేదవ్యాస్, కమిషనర్ ఎం.జస్వంతరావు, స్పెషల్ ఆఫీసర్ పి.వి.రమేష్‌కుమార్, కౌన్సిలర్ బేబి సరోజిని, కొండ్రు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిలో జిల్లాకు మొదటి ర్యాంక్ : కలెక్టర్

ప్రజాశక్తి - కలెక్టరేట్

జన్మభూమి నిర్వహణ తదితర అంశాలలో ఓవరాల్‌గా రాష్ట్రవ్యాప్తంగా జిల్లాకు మొదటి ర్యాంకు లభించిందని జిల్లాకలెక్టర్ బి.లక్ష్మీకాంతం వెల్లడించారు. శనివారం కలెక్టర్ బంగ్లా నుండి జిల్లా అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జన్మభూమిలో ఇప్పటివరకు 67 వేలు అర్జీలు వచ్చాయని, వీటిని మీకోసంలో 47 వేలు అప్‌లోడ్ చేసినప్పటికీ ఉపయోగం



లేకుండాపోయిందని రియల్‌టైమ్ గవర్నెన్స్ వెబ్‌సైట్‌లో కేవలం 16 వేలు మాత్రమే అప్‌లోడ్ చేయడం పట్ల జిల్లా కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. శనివారం ఉదయం ముఖ్యమంత్రి నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఈ అంశం లేవనెత్తారన్నారు. దీనిపై గంటగంటకు సమీక్షిస్తున్నామన్నారు. విజయవాడ కార్పొరేషన్‌కు సంబంధించి 7000 పిటీషన్లు అప్‌లోడ్ కావాల్సి ఉందని, వేగం పెంచాలన్నారు. అప్‌లోడ్ చేయడానికి మొబైల్ యాప్ బాగా వినియోగించాలని కలెక్టర్ సూచించారు. ఆర్థికేతర అంశాల్లో పాతవి 4200 గ్రీవెన్స్ ఆదివారంలోగా పరిష్కారం చేయాలన్నారు.

జన్మభూమిలో 9 అంశాలను నాలుగు ర్యాంకులు సాధించామన్నారు. ఆరోగ్యం-ఆనందం, జన్మభూమి-మాఊరు అంశాల్లో మొదటిస్థానం, విద్య-వికాసం రెండోస్థానం, సాధికార మిత్ర 7వ స్థానం పొందామని, ఓవరాల్‌గా మొదటి ర్యాంకు వచ్చిందన్నారు. ఇందుకోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ, కృత్తివెన్ను మండలం గరికిపూడి గ్రామ ప్రత్యేకాధికారికి అవార్డులు ఇస్తున్నట్లు తెలిపారు. సరిగా అప్‌లోడ్ చేయని వారికి షోకాజ్ నోటీసులు ఇస్తున్నామన్నారు.


జన్మభూమి యాక్టివిటీ-ఎ, బి ప్రొఫార్మాలు గ్రామసభ పూర్తికాగానే రియల్‌టైమ్‌లో అప్‌లోడ్ చేయాలని కంప్యూటర్ నిపుణులను వెంటదీసుకొని వెళ్లాలని సూచించారు. తొలుత జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 360 ఎకరాల్లో చంద్రన్న ఆప్కాబ్ రైతుల క్షేత్రాలు అభివృద్ధి చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నామని, మత్స్యరంగంలో అత్యధిక తలసరి ఆదాయం లభిస్తుందని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ కాన్ఫరెన్స్‌లో డిఆర్ఒ బి.ఆర్.అంబేద్కర్, ఆర్‌డిఒ జె.ఉదయభాస్కర్, మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు, సిపిఒ జగన్మోహనరావు, డిఇఒ శర్మ పాల్గొన్నారు.

రేపటి నుంచి శ్రీ తిరుపతమ్మ రంగుల మహోత్సవాలు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు

రాష్ట్రంలోనే ప్రసిద్ధి గాంచిన శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవాలు ఈ నెల ఎనిమిదోతేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఏర్పాట్లను ఇప్పటికే ఆలయ అధికారులు, వివిధ శాఖాధికారులు పూర్తిచేశారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే అమ్మవారి రంగుల మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. కొన్ని వందల సంవత్సరాల నుంచి వస్తున్న ఆనవాయితీ ప్రకారం రెండు సంవత్సరాలకు ఒకసారి శ్రీగోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారితో సహా పరివార దేవతా మూర్తులు రంగుల మహోత్సవం నిమిత్తం పెనుగంచిప్రోలు నుంచి జగ్గయ్యపేటకు భారీ ఊరేగింపుతో వెళ్తాయి. జగ్గయ్యపేటకు చేరుకున్న దేవతా మూర్తులకు ఆనవాయితీగా వస్తున్న ఆచారం ప్రకారం జగ్గయ్యపేట పట్టణానికి చెందిన నకాసి కుటుంబం వారు రంగుల మహోత్సవం నిర్వహిస్తూ ఉంటారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు పెద్దసంఖ్యలో ప్రజలు, భక్తులు తరలివస్తారు. సోమవారం శ్రీ తిరుపతమ్మ అమ్మవారు పరివార దేవతామూర్తులు రంగుల మహోత్సవం నిమిత్తం ఉదయం 6:24 గంటలకు అమ్మవారి ఆలయం వద్ద నుంచి భారీ ఊరేగింపుగా బయలుదేరుతారు. గ్రామానికి చెందిన రజకులు ఈ విగ్రహాలను అత్యంత భక్తిశ్రద్ధలతో శిరస్సుపై ఉంచుకుని డముకులు, మేళతాళాలు, వివిధ నృత్యకళా ప్రదర్శనల నడుమ ఉత్సవం ప్రారంభమవుతుంది. అమ్మవారి ఆలయం వద్ద నుంచి ప్రారంభైన ఈ ఉత్సవం మధ్యాహ్నం 3 గంటల సమయానికి పడమటి బజారులో ఉన్న అమ్మవారి రంగుల మండపం వద్దకు చేరుకుంటాయి. ఇప్పటికే అధికారులు అమ్మవారి రంగుల మండపంలో వివిధ రంగులతో విద్యుద్దీపాలతో ముస్తాబు చేశారు. రంగుల మంటపం వద్దకు చేరుకున్న అమ్మవారిని పరివార దేవతా మూర్తులకు ప్రత్యేకమైన పూజలు, అలంకరణలు నిర్వహించిన అనంతరం రాత్రి తొమ్మిది గంటలకు లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయబడిన గ్రామానికి చెందిన రైతుల 11 ఎడ్లబళ్ళపై దేవతా మూర్తుల విగ్రహాలను ఉంచుతారు. లాటరీ పద్ధతిలో ఎంపికైన 11 మంది రైతులు వారి వారి ఎద్దుల బళ్ళను గజమాలలతో, విద్యుద్దీపాలతో శోభాయమానంగా అలంకరించుకుని రంగుల మండపం వద్దకు చేరుకుంటారు. వరుస క్రమంలో ఉంచిన 11 ఎడ్ల బళ్ళపై అమ్మవారితో సహా పరివార దేవతా మూర్తులను ఒకొక్క బండిపై ఉంచి ఊరేగింపుగా బయలుదేరుతారు. ఈ ఉత్సవం రాత్రి 12 గంటలకు మక్కపేట గ్రామానికి చేరుకుంటాయి. చిల్లకల్లు మీదుగా మంగళవారం ఉదయం 8 గంటలకు అమ్మవారు, పరివార దేవతా మూర్తులు జగ్గయ్యపేట రంగుల మంటపం వద్దకు చేరుకుంటారు. ఈ గ్రామాలకు వెళ్లే సమయంలో భక్తులు అమ్మవారి ఎద్దుల బళ్ళకు అడుగడుగునా వార్లు పోసి కొబ్బరికాయలు కొడుతూ వారి వారి మొక్కుబడులు చెల్లించుకుంటూ ఉంటారు. అలా రంగుల మహోత్సవం నిమిత్తం జగ్గయ్యపేటకు చేరిన అమ్మవారు 20 రోజుల అనంతరం 29న ఉదయం 6:02 గంటలకు రంగుల మహోత్సవం పూర్తి చేసుకుని ప్రత్యేక పూజల అనంతరం మళ్లీ తిరుగుప్రయాణం ప్రారంభమవుతుంది. జగ్గయ్యపేట పట్టణం నుంచి చిల్లకల్లు, వత్సవాయి మండలం భీమవరం మీదుగా లింగగూడెం గ్రామానికి పల్లకీలు చేరుకుంటాయి. లింగగూడెం గ్రామానికి చేరుకున్న పల్లకీలు రాత్రి 10 గంటలకు ఊరేగింపుగా పెనుగంచిప్రోలు అమ్మవారి రంగుల మంటపం వద్దకు చేరుకుంటాయి. ఈ రంగుల మంటపం వద్ద వివిధ రకాల క్రతువులు నిర్వహించిన అనంతరం అమ్మవారు పరివార దేవతా మూర్తులకు ప్రత్యేక అలంకరణలు, ప్రత్యేక పూజలు నిర్వహించిన తదుపరి రథంపై అమ్మవారిని ఉంచి ఊరేగింపుగా బుధవారం ఉదయం 5 గంటలకు ఆలయానికి చేరుకుంటాయి. బుధవారం మాఘ శుద్ధపౌర్ణమి సంపూర్ణ చంద్రగహణం కావడంతో ఉదయం 11 గంటలకు అన్ని దేవాలయాలను మూసివేసి (కవాటబంధనం) అదే రోజు రాత్రి పది గంటలకు ఆలయ సంప్రోక్షణ నిర్వహిస్తారు. ఫిబ్రవరి ఒకటో తేదీన మాఘశుద్ధ పాఢ్యమి ఉదయం 6:06 గంటలకు అఖండ జ్యోతి స్థాపన, హోమగుండం ప్రజ్వలన జరుగుతాయి. అదేరోజు ఉదయం 8:16 గంటలకు అమ్మవారి దీక్షా స్వాముల తిరుముడి సమర్పన, దీక్షా స్వాములకు అన్నదాన కార్యక్రమం ప్రారంభం, రాత్రి 9:31 గంటలకు శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుంది.

పెనుగంచిప్రోలులోని తిరుపతమ్మ ఆలయం





ఉషారామలో తెలుగమ్మాయి విజేతలకు బహుమతులు అందజేస్తున్న చైర్మన్ రామబ్రహ్మం తదితరులు



బలవంతపు వసూళ్లు ఆపు చేయాలి

గన్నవరం : అక్రమంగా డెల్టా షుగర్ కర్మాగారాన్ని మూసేయడమే కాకుండా బలవంతంగా రైతుల నుంచి బాకీ వసూళ్లకు పూనుకోవడం దుర్మార్గమని ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డిఎస్.ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక సంఘ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ చెరకు సాగు సమయంలో ప్రోత్సాకాలుగా అందించిన ఎరువులు, పురుగుమందులు, ఇతర వనరుల ఖరీదును రైతుల అగీకారం లేకుండా బలవంతంగా వసూలు చేయాలని కేన్ కమీషనర్ ఆదేశాలు ఇవ్వడం దారుణమన్నారు. ఫ్యాక్టరీని మూసి వేయవద్దని రైతులు, రాజకీయ పక్షాలు, రైతు సంఘాలు, కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన జరిపినా యాజమాన్యం గానీ, ప్రభుత్వం గానీ పట్టించుకోలేదన్నారు. కర్మాగారం మూసేయకుండా అడ్డుపడలేని కేన్ కమీషనర్ బకాయిల వసూళ్లకు ఆసక్తి చూపడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. యాజమాన్యంతో కుమ్మక్కై ఈవిధమైన చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులతో చర్చించినపుడు బకాయిలు మినహాయింపు ప్రస్తావనే రాలేదని, ఒక సందర్భంలో బకాయిలు అడగమనే మాట చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ విషయంమర్చిపోయి చెరకు లోలిన సొమ్ములో బకాయిలు మినహాయించాలనిచెప్పడం సరికాదన్నారు. యాజమాన్యం తన తీరు మార్చుకోకుంటే రైతులతో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు దీనిపై జోక్యం చేసుకుని యాజమాన్య తీరును నియంత్రించాలని కోరారు. రైతుల ఎవ్వరూ బకాయిలు కట్టోదని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు ఆవుటపల్లి సుబ్బారావు, సురగాని సాంబశివరావు పాల్గొన్నారు.

ముగిసిన ఉషారామ యువర్‌ఫెస్ట్

ఉంగుటూరు : విద్యార్థులను సంపూర్ణ వ్యక్తిత్వం గల వ్యక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో యువజనోత్సవాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం అన్నారు. కళాశాలలో రెండురోజులుగా జరిగిన యువర్‌ఫెస్ట్-2018 శనివారంతో ముగిసింది.విజేతలకు బహుమతులు చైర్మన్ చేతులు మీదుగా అందజేశారు.ఉషారామ ఐటి విద్యార్థి మహ్మద్ ఖుద్దూస్ ప్రతిష్టాత్మకమైన ఇంజనీర్‌కా మహాసంగ్రామ్ విజేతగా నిలిచి రూ.50వేలు బహుమతి అందుకున్నాడు. రెండో బహుమతి రూ.25 వేలు విగ్నేష్ అందుకోగా, ధనేకుల కళాశాలకు చెందిన జాహ్నవి రూ.15వేలు గెలుచుకున్నారు. యువకులలో సమగ్ర వ్యక్తిత్వ సౌందర్యం కోసం నిర్వహించిన మిస్టర్ ఫర్‌ఫెక్ట్ విజేతగా వికాస్ కళాశాలకు చెందిన బి.దివ్యరాజా గెలుచుకున్నాడు. స్పాట్ ఫొటోగ్రఫీ పోటీలలో గుడివాడ వికెఆర్ అండ్ విఎన్‌బి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎ.వెంకట్,పాటల పోటీలలో ఏలూరు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన బి.జి విక్రాంత్,అమృతసాయి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎ.ఐశ్వర్య,తెలుగువెలుగు పోటీలలో షేక్ సుహేల్,షార్ట్ ఫిల్మ్ం పోటీలలో ఉషారామకు చెందిన ఎం.వెంకటసాయికుమార్ విజేతలుగా నిలిచారు.డాన్స్ పోటీలలో ఆంధ్ర లయోలా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన పి.కృష్ణమూర్తి,ఉషారామకు చెందిన బి.సాయిలక్ష్మీలు విజేతలుగా నిలిచారు.ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలుగమ్మాయి పోటీలలో వి.మానస మొదటి బహుమతి,ఎ.నిత్యసహస్ర రెండో బహుమతి,పి.మానుష మూడో బహుమతి గెలుచుకున్నారు.డాక్టర్ రావెళ్ళ లక్ష్మీ ఈ పోటీలకు నాయ్యనిర్ణేతగా విచ్చేశారు.



'తిరుమల'కు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ గుర్తింపు

ప్రజాశక్తి - నరసరావుపేట రూరల్

విద్యార్థులకు తమకు ఉన్న వ్యవస్థాపకత, నైపుణ్యత పెంపొందించుటకు కావల్సిన సహాయ సహకారాలను కేంద్ర ప్రభుత్వం అన్నీ విధాల అందిస్తుందని నైపుణ్యాభివృద్ధి సంస్థ వైస్ ప్రెసిడెంట్ వికాసింగ్ అన్నారు. స్థానిక తిరుమల ఇంజినీరింగ్ కళాశాల్లో శనివారం నిర్వహించిన సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే వ్యవస్థాపన నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఆయన ఆవిష్కరించారు. జిల్లాలో అన్నీ ఇంజినీరింగ్ కళాశాలల కంటే మొదటిగా తిరుమల ఇంజినీరింగ్ కళాశాల్లో నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. అన్నీ కళాశాలల విద్యార్థులు ఈ కేంద్రం సేవలు ఉపయోగించుకొని కళాశాల చైర్మన్ బొల్లా బ్రహ్మనాయుడు, కార్యదర్శి రావెల సత్యనారాయణ తెలిపారు. ప్రిన్సిపల్ వైవి.నారాయణ మాట్లాడుతూ యాజమాన్యం, అధ్యాపకుల సమిష్టి కృషితో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ తమ కళాశాలలో స్థాపించగలిగామన్నారు. కార్యక్రమంలో వి.ప్రవీణ్‌కుమార్, జి.గురునాథం, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వృద్ధులకు కళ్ళజోళ్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ శశిధర్

ఎమ్మెల్యే జీవీ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి, వినుకొండ

ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చేస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ కోన శశిధర్ కొనియాడారు. శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో శనివారం ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా నియోజకవర్గ ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తున్న ఎమ్మెల్యే జీవీ ఈ ప్రాంతంలో ఉండడం మీ అందరి అదృష్టమన్నారు. ఎన్నెస్పీ కాలనీలోని స్టేడియం, గ్రంథా లయం, పార్కు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారని అన్నారు. ఎన్నెస్పీ భూములపై ఉన్న సమస్యలపై చర్చించి అభివృద్ధి పనులు చేయించాలన్నారు. అనంతరం వృద్ధులకు కళ్ళజోళ్ళు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనే యులు, మార్కెట్‌యార్డు చైర్మన్ ఎం.ఆంజనేయులు, మున్సిప ల్ చైర్‌పర్సన్ పఠాన్ సమీరాఖానమ్ షమీమ్, వైస్ చైర్మన్ పెండెల శ్రీనివాసరావు, బాలగురవయ్య, పీవీ సురేష్‌బాబు, తుపాకుల కొండలరెడ్డి, జీవీ రమణ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎంఆర్‌పిఎస్ రిలే దీక్షలు

ప్రజాశక్తి - రొంపిచర్ల

ఎస్సీ వర్గీకరణ కోరుతూ ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే దీక్షల్లో శనివారం నాల్గవ రోజుకు చేరుకున్నాయి. ఈ నిరాహార దీక్షల్లో పాల్గొన్న ఎమ్‌ఆర్‌పియస్ రాష్ట్ర నాయకులు బూదాల బాబురావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు తమ ఉద్యమం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్‌ఆర్‌పియస్ మండల నాయకులు బందెల దానియేలు, వర్లా చిరంజీవి పాల్గొన్నారు.

సైనికుల్లా పని చేస్తున్నాం : జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- నూజండ్ల

ముఖ్యమంత్రి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు పేదల దరిచేరుస్తూ సమగ్రవంతమైన పాలనను అమలు పరుస్తూ సైనికుడిలా పని చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోన శశిధర్ అన్నారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన నూజెండ్లలో జరిగిన జన్మభూమి సభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పేదల కోసం పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించే బాధ్యత ప్రతి అధికారిపై ఉందన్నారు. జిల్లాలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం రూ.128 కోట్లు మంజూరు చేసిందని, నూజెండ్ల రక్షిత మంచినీటి పథకం మరమ్మతులకు రూ.1.30కోట్లు మంజూరు చేశామన్నారు. కూరగాయలు, పండ్లు పండించేందుకు వినుకొండ ప్రాంతం అనువుగా ఉందని, తద్వారా జిల్లాలో వెనుకబడిన ప్రాంతంగా ఉన్న వినుకొండ హార్టికల్చర్ హబ్‌గా మారే అవకాశం ఉందని అన్నారు.

నూజెండ్లకు రూ.100కోట్లు

రూరల్, అర్బన్ పథకం ద్వారా నూజెండ్ల మండలానికి రూ.100 కోట్ల నిధులు మంజూరయ్యాయని కలెక్టర్ పేర్కొన్నారు. మున్సిపల్ పట్టణ కేంద్రాల్లో ప్రజలకు ఎటువంటి మౌలిక వసతులు కల్పిస్తున్నారో, అటువంటి వసతులను నూజెండ్ల మండలంలో కల్పిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సహకారంతో ఈ పథకం నూజెండ్లకు వచ్చాయని అన్నారు. ఈ నిధుల ద్వారా మండలంలోని పంచాయతీలతో పాటు మారుమూల గ్రామాలను అభివృద్ధి చేస్తారని తెలిపారు.



డ్వాక్రా సంఘాలకు రుణాల చెక్కును అందజేస్తున్న కలెక్టర్

నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలు ఇనాం భూములు, అగ్రహార భూములు ఉండడం వల్ల కొన్ని దశాబ్దాలుగా భూమిని సాగు చేసుకొని ఫల సాయంతో జీవనం సాగిస్తున్న రైతులకు ఎటువంటి ఆధారం లేక ఇబ్బందులకు గురవుతున్నారని, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. భూమిని నమ్ముకొని జీవిస్తున్న రైతులకు భూమి హక్కు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. బ్యాంకు అధికారులు చేసిన పొరపాటుకు రైతులకు రుణమాఫీ జరగక వందలాది మంది రైతులు ఇబ్బంది పడ్డారని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. బ్యాంకు అకౌంట్ ఆన్‌లైన్‌లో సెల్ఫ్ డిక్లరేషన్ నమోదు చేయడం వల్ల నూజెండ్ల ప్రాంతంలో 220 మంది రైతులకు రుణమాఫీ కాలేదని, దీనిపై రైతు సాధికారిక, సీఈవో, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్లబిమ్ము బాల పేరిరెడ్డి, జడ్పీటీసీ మురుగుల ఆదెమ్మ, ఎంపీపీ నంబుల అంకమ్మ, లగడపాటి వెంకట్రావు, గంగినేని ఆంజనేయులు, మద్దుల సత్యనారాయణ, సర్పంచ్ మల్లేశ్వరరావు, ప్రత్యేక అధికారి ఆదినారాయణ, తహశీల్దార్ పద్మాదేవి, ఎంపీడీవో టి. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఈపూరులో డ్వాక్రా సంఘాలకు చెక్కును అందజేస్తున్న ఎంపిపి

ఈపూరు : మండలంలోని కొచ్చెర్ల, ఉప్పరపాలెంలో నిర్వహించిన సభలో ఎంపిపి రాపర్ల రామాంజమ్మ హాజరై మాట్లాడారు. 36 పొదుపు సంఘాల సభ్యులకు రూ.ఒక కోటి ఇరవై ఆరు లక్షల చెక్కును అందజేశారు. విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేశారు.

యడ్లపాడు : మండల పరిధిలోని కారుచోల, గుత్తావారిపాలెం గ్రామాల్లో సభకు మంత్రి పత్తిపాటి పుల్లారావు హాజరై మాట్లాడారు.

రొంపిచర్ల : మండలంలో సంతగుడిపాడు, రామిరెడ్డిపాలెం, తురుమెల్ల గ్రామాలలో నిర్వహించిన సభలో ఎమ్మెల్సీ మహ్మద్ షరీఫ్ మాట్లాడారు. ఆటల్లో గెలుపొందిన విజేతలకు బహుమాతులు అందజేశారు.సంతగుడిపాడు గ్రామంలో శ్మశాన వాటిక, సిమెంట్ రోడ్లు, పింఛన్లు, బస్సు సౌకర్యం తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.

నాదెండ్ల : మండల పరిధిలోని ఎనుగుంపాలెం గ్రామం, బుక్కాపురం గ్రామాల్లో నిర్వహించిన సభలో ఎంపిడిఓ జి.కాశయ్య హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు.

రౌడీషీట్ ఎత్తివేయాలని బొల్లా వినతి

ప్రజాశక్తి-వినుకొండ రూరల్

వైసిపి, టిడిపి ఇరువర్గీయుల పై రౌడీషీట్ ఓపెన్ చేసిన పోలీసులు టిడిపి వర్గీయుల రౌడీషీట్ ఎత్తివేసి వైసిపి వర్గీయుల పై రౌడీషీట్ కొనసాగించటం ఏకపక్షమైన చర్య అని, వెంటనే తమ పార్టీ వర్గీయుల పై రౌడీషీట్‌లు ఎత్తివేయాలని జిల్లా రూరల్ ఎస్‌పి సిహెచ్.వి. అప్పలనాయుడ్ని వినుకొండ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త బొల్లా బ్రహ్మనాయుడు కోరారు. బొల్లాపల్లి మండలంలోని గరికపాడులో 33 మంది పై రౌడీషీట్‌లు ఉన్నాయని, అదే సమయంలో టిడిపి వర్గీయుల పై పెట్టిన 33 మందిలో 30 మంది పై రౌడీషీట్ తొలగించారని అన్నారు. రౌడీషీట్ ఉన్నాయని, మీరు ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలలో పాల్గొనేందుకు వీలు లేదంటూ పోలీసులు ఆంక్షలు విధిస్తున్నారని అన్నారు. ఏ కార్యక్రమం జరిగినా, తమ పార్టీ వర్గీయులను రానివ్వకుండా పోలీసులు ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తున్నారని అన్నారు. టిడిపి వర్గీయుల పై ఏ విధంగానైతే రౌడీ షీట్‌లు తొలగించారో తమ వర్గీయుల పై రౌడీషీట్‌లు ఎత్తివేయాలని కోరారు. 2006లో పెట్టిన రౌడీషీట్‌లు ఇప్పటికి ఆ 33 మందిని వేధిస్తున్నాయన్నారు. గతేడాది అక్టోబర్ జిల్లా వైసిపి నాయకత్వం ఆధ్వర్యంలో మిమ్మల్ని కలిసి విన్నవించినట్లు తెలిపారు. ఇప్పటికి గరికపాడులో ప్రశాంత వాతావరణం నెలకొందని, పదేళ్ళుగా ఎటువంటి కేసులు లేవని, విచారించి వెంటనే రౌడీషీట్‌ను ఎత్తివేయాలన్నారు. బొల్లాతో పాటు న్యాయవాది సికె. రెడ్డి, పార్టీ నాయకులు కొప్పెల దేవరాజు, అంజిరెడ్డి, దండు చెన్నయ్య, బద్దే నాయక్, గురవయ్య, వెంకటేశ్వర్లు, మూలే వెంకటేశ్వర్‌రెడ్డి, నరాలశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఎస్పీతో మాట్లాడుతున్న బొల్లా



పోటీలను తిలకిస్తున్న వివిధ గ్రామాల ప్రజలు

కోలాహలంగా ఎడ్ల పందేలు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

రైతులకు కేరింతలు, చప్పట్లు, ఈలలు ఆనందోత్సాహాల నడుమ 5వ రోజు గింజుపల్లి పెదబాపయ్య చౌదరి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒంగోలు జాతి పశు ప్రదర్శనలో భాగంగా 6వ రోజు చెక్కబండి లాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలైన ఎడ్లకు పలు దాతలు అందించిన నగదును గెలుపొందిన ఎడ్ల జతలకు నిర్వాహకులు అందించారు. ప్రదర్శనలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి రైతులు వచ్చి తిలకించారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ

ప్రజాశక్తి -వినుకొండ

ప్రభుత్వ జూనియర్ కళాశాల 49వ వార్షికోత్సవ వేడుకలు కళాశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించారు. ఈ వేడుకలకు కళాశాల ప్రిన్సిపాల్ కె.రాజేశ్వరరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జీవి. ఆంజనేయులు హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో శివశక్తి ఫౌండేషన్ ద్వారా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కళాశాలకు వసతి గృహ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చిట్టిబాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు సౌదాగర్ జానీబాషా, ముంద్రు హనుమంతు రావు, దాసయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే జివి

కిడ్నీ రాకెట్ మూలాలు టిడిపిలోనే : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నరసరావుపేట



టిడిపి కనుసన్నల్లలోనే కిడ్నీ రాకెట్ జరిగిందని దీనికి ఆర్డీవో, తహశీల్దార్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం వైసిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కిడ్నీ రాకెట్ మూలాలు టిడిపిలోనే ఉన్నాయని, వారి అనుమతితోనే కిడ్నీ రాకెట్‌కుసంబంధించి అనుమతి పత్రాలు ఆర్డీవో తహశీల్దార్ ఇచ్చారని ఆరోపించారు. బర్త్, రెసిడెన్షియల్ సర్టిఫికెట్లు, ల్యాండ్ కన్వర్షన్, అడంగల్, పట్టాదారు పాసుపుస్తకాలు అధికార పార్టీ చెబితేనే ముఖ్యంగా స్పీకర్ కోడెల తనయుడు శివరామకృష్ణ అనుమతితోనే తాము దరఖాస్తులు పరిశీలిస్తున్నామని, సర్టిఫికెట్లు జారీ చేస్తున్నామని అనేక మార్లు ఆర్డీవో, తహశీల్దార్ బహిరంగముగా చెబుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. టిడిపి నేతల అనుమతి కోట నుండి పర్మీషన్ వచ్చేదాక తాము ఏమి చేయలేమని వారు బహిరంగముగా చెప్పే మాటలను ఆయన గుర్తు చేశారు. కిడ్నీ రాకెట్ ముఠా సభ్యులకు ఆర్డీవో, తహశీల్దారుల అనుమతులు లభించాయన్నారు. జిల్లా అధికారుల సైతం టిడిపి నేతలు ప్రభావితం చేశారని ఆరోపించారు. కల్తీ పాలు, మందులు, బెట్టింగ్‌లు, ప్యాకాట శిబిరాలు, వ్యభిచార గృహాల నిర్వాహణ మొత్తం వారి మద్దతుతోనే అండదండలు ఉన్నాయన్నారు. అవినీతి, అక్రమ కార్యాలాపాలతో నరసరావుపేట ప్రతిష్టను దిగజార్చారన్నారు. టిడిపికి ధైర్యం ఉంటే ఆర్డీవో, తహశీల్దార్లను సస్పెండ్ చేసి నిస్పక్షపాతంగా విచారణ చేసి దోషులను శిక్షించాలని అన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌ను కలిసి విచారణ వేగవంతం అయ్యే విధంగా పారదర్శకంగా ఉండాలని వైసిపి కోరుతుందన్నారు.

ఒక గ్రూపునకే పింఛన్లు ఇస్తున్నారు

అధికారులను నిలదీసిన ఎంపిటిసి



సమస్యలు ప్రస్తావిస్తున్న కొమెరపూడి ఎంపిటిసి



మాచర్లలో మాట్లాడుతున్న రాయపాటి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఒకవర్గం వారికే పింఛన్లు ఇస్తూ రాజకీయ వివక్ష చూపుతున్నారని గత ప్రభుత్వంలో రాజకీయాలతో సంబంధం లేకుండా అందరికీ పింఛన్లు ఇచ్చామని ఇప్పుడే ఇలా ఎందుకు జరుగుతుందని కొమెరపూడిలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో అధికారులను ఎంపిటిసి కళ్లం విజయభాస్కరరెడ్డి నిలదీశారు. మండలంలోని కొమెరపూడి, కట్టావారిపాలెం, ధూళిపాళ్ల గ్రామాలలో జన్మభూమి మాఊరు కార్యక్రమం శనివారం నిర్వహించారు. కొమెరపూడిలో జరిగిన జన్మభూమి గ్రామసభలో టిడిపి నాయకులు, వైసిపి ఎంపిటిసి మధ్య కొంతసేపు వివాదం నెలకొంది. కొమెరపూడిలో మూడున్నర సంవత్సరాలకాలంలో 55 పింఛన్లు మాత్రమే పంపిణీ చేశారని వాటిలో 42 పింఛన్లు టిడిపి వారికే ఇచ్చారని తహశీల్దార్‌ను నిలదీశారు. సాగర్‌లో 572 అడుగులు నీరున్నా దాళ్వాకు సాగునీరు విడుదల చేయకుండా ప్రభుత్వం దద్దమ్మలా వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రతిగా టిడిపి మండల అధ్యక్షులు మక్కపాటి రామచంద్రరావు, జిల్లా కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, మాజీ యార్డుచైర్మన్ ఆళ్ల సాంబయ్య ఎంపిటిసిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుతడులకు, మంచినీళ్లకు నీళ్లు ఇవ్వాలనే ముందుచూపుతోనే దాళ్వాకు నీరు ఇవ్వలేదని సమాధానమిచ్చారు. దీనిపై టిడిపి నాయకులు, ఎంపిటిసిల మధ్య కొద్దిసేపు వాగ్వివాదం చోటుచేసుకుంది. తహశీల్దార్ పి.శంకర్‌బాబు సమాధానం చెప్తూ అర్హులైన వారందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు, పక్కా ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. జన్మభూమి సందర్భంగా ఆయా గ్రామాలలో పశువైద్య శిబిరాలు, వైద్య శిబిరాలు నిర్వహించారు. రంగోలి, ఆటలపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమాల్లో తహశీల్దార్ పి శంకర్‌బాబు, ఎఓ వి.నరేంద్రబాబు, ఎంపిడిఓ పిఎస్ పద్మాకర్, ఎంపిపి బొర్రా వెంకట కోటేశ్వరరావు, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు.

మాచర్ల : పట్టణంలోని 13,14,15 వార్డులలో నిర్వహించిన సభకు ఎంపీ రాయపాటి సాంబశివరావు సోదరుడు రాయపాటి శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. చంద్రబాబు పాలనకు మద్దతుగా ప్రజలు నిలవాల్సిన అవసరం ఉందన్నారు.

అమరావతి : మండల పరిధిలోని లింగాపురంలో నిర్వహించిన సభలో స్థానిక మండలపరిషత్ అధ్యక్షులు నంబూరు చిట్టెమ్మ హాజరై మాట్లాడారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు.

పెదకూరపాడు : అర్హత కల ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని జిల్లా కేంద్రబ్యాంక్ డైరెక్టర్ ఎన్‌కె విఎస్ వరప్రసాద్ అన్నారు. మండలంలోని గారపాడు, హుస్సేన్‌నగరంలో నిర్వహించిన సభలో మాట్లాడారు.

సత్తెనపల్లి : శాంతి భద్రతలకు భంగం కల్గిస్తే ఎంతటి వారినైన ఉపేక్షించేది లేదని వారి పట్ల కఠినంగా వ్యవహిస్తానని స్పీకర్ కోడెల శివప్రసాదరావు హెచ్చరించారు. పట్టణంలోని 5 వార్డులో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు.



నగదు అందజేస్తున్న బీమామిత్ర, తదితరులు

చంద్రన్న బీమా పేదలకు వరం

బెల్లంకొండ :

చంద్రన్న బీమా పేదలకు వరమని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్‌కె మస్తాన్‌షరీఫ్ అన్నారు. మండలంలోని వెంకటాయపాలెం గ్రామానికి చెందిన బంట్రోతు చంద్రశేఖర్ (29) అనారోగ్యంతో ఈ నెల 3న మృతిచెందాడు. చంద్రన్న బీమా ద్వారా వారి కుటుంబసభ్యులలో నామిని అయిన బంట్రోతు రామకోటేశ్వరరావుకు బీమామిత్ర అరుణ మస్తాన్‌షరీఫ్, వెలుగు ఎపియం సమక్షంలో నగదును అందజేశారు.



మాట్లాడుతున్న జల్లి రమణయ్య

'వర్గీకరణకు మద్దతిచ్చినవారికే ఓట్లు'

ప్రజాశక్తి-మాచర్ల

ఎస్సీ వర్గీకరణకు సహకరించే పార్టీకే మాదిగల ఓట్లు వేస్తామని ఏపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జల్లి రమణయ్య అన్నారు. స్థానిక నరిశేటి కళ్యాణమండపంలో రాష్ట్ర ప్రతినిధుల సమావేశం శనివారం నిర్వహించారు. రమణయ్య మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని, ఎస్సీ వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానంచేసి కేంద్రానికి పంపించాలని రమణయ్య డిమాండ్ చేశారు. ఎన్నో వర్గాల గురించి కులాల గురించి పాదయాత్రలో హామీల వర్షం కురిపిస్తున్నా జగన్‌కు మాదిగల సమస్య గుర్తుకురావడం లేదా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో 40 లక్షలకు పైగా మాదిగలు ఉన్నారని మాఓట్లు ఆయనకు అక్కరలేదా అన్నారు. వర్గీకరణకు ఆయన మద్దతు తెలియజేయకపోతే రెక్కవిరిగిన ఫ్యాన్ అయిపోతుందని రమణయ్య అన్నారు. మాదిగల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, ప్రత్యేక కమిషన్‌లు వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజు, దాసు పాల్గొన్నారు.

నేడు డీఎస్సీ మ్యాథ్స్, టెట్‌పై అవగాహన

ప్రజాశక్తి-సత్తెనపల్లిటౌన్

డిఎస్సీ మ్యాథ్స్, టెట్‌కు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత అవగాహన సదస్సు పట్టణంలోని బాప్టిస్టుచర్చి వెనుక గల రెయినీస్ కాలేజ్ ఫర్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహిస్తారని డైరెక్టర్ ముదవర్తి రమేష్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిఎస్సీ మ్యాథ్స్, టెట్‌కు సిద్ధమయ్యే అభ్యర్థులకు సిలబస్, ప్రిపరేషన్ స్క్రిప్ట్‌ల గురించి ఈసదస్సులో శిక్షణ ఇస్తారు. అభ్యర్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు. వివరాలకు 7799244255 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

తినుబండారాల దుకాణంపై టాస్క్‌పోర్స్ సోదాలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్



గోదాములో సోదాలు నిర్వహిస్తున్న టాస్క్‌పోర్స్ పోలీసులు

తినుబండారాల దుకాణాలలో నిషేధిత గుట్కా, ఖైనీ ఫ్యాకెట్లు విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు పట్టణంలోని తినుబండారాల దుకాణంలో టాస్క్‌పోర్స్ పోలీసులు శనివారం సోదాలు నిర్వహించారు. పేరయ్య హాస్పటల్ సమీపంలో ఓ దుకాణంలో గుట్కాలు ఓ వ్యక్తికి విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి సుమారు 25 ప్యాకెట్ల గుట్కాలను స్వాధీనం చేసుకున్నారు. తినుబండారాల దుకాణంలో సోదాలు నిర్వహించారు. అయితే దుకాణంలో ఎటువంటి గుట్కా ప్యాకెట్లు లభ్యం కాలేదు. దుకాణ యజమానికి సంబంధించిన ముప్పాళ్ల మండలం ఇరుకుపాలెం వద్ద నున్న గోదాములో కూడా తనిఖీలు నిర్వహించారు. అయితే ఎటువంటి ఖైనీ ఫ్యాకెట్లు లభ్యం కాకపోవడంతో పోలీసులు వెనుదిరిగారు. ఈసోదాల్లో టాస్క్‌పోర్స్ పోలీసులతో పాటు ముప్పాళ్ల ఎస్సై భుజంగరావు, పట్టణ పోలీసులు ఉన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం : కోడెల



పుల్లారావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న స్పీకర్

ప్రజాశక్తి సత్తెనపల్లి

స్వచ్ఛందసేవా సంస్థలు సేవా కార్యక్రమాలలో ముందుండాలని స్పీకర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. శనివారం ఆయన పట్టణంలోని మద్దివారిభావి సెంటర్‌లో అభ్యుదయ విజ్ఞాన సమితి వ్యవస్థాపకులు మాడా పుల్లారావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆయన తనయుడు మాడా మల్లికార్జునరావు ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కోడెల శివప్రసాదరావు మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థలు సేవా కార్యక్రమాలను నిర్వహించటంలో ప్రధాన పాత్రను పోషించాలి అన్నారు. అందులో భాగంగా అభ్యుదయ విజ్ఞాన సమితి ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాలను ఆయన అభినందించారు. మాడా పుల్లారావు మన మధ్యలేకపోయిన ఆయన ఆలోచనలను ఆయన తనయుడు మల్లిఖార్జునరావు కొనసాగించటం అభినందనీయం అన్నారు. అదేవిధంగా పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన 300 మంది పేదలకు దుప్పట్లు , వస్త్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ యేల్లినేడి రామస్వామి , పట్టణ పార్టీ అద్యక్షులు చౌట శ్రీనివాసరావు , సయ్యద్ పెదకరిముల్లా , తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

9న టెన్నీస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

కంటెపూడి విలేజ్ వెల్‌ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని నియోజకవర్గ స్థాయిలో టెన్నీస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఈనెల 9వ తేదీన జరుగుతుందని నిర్వాహకులు రాజశేఖర్‌రెడ్డి శనివారం తెలిపారు. సత్తెనపల్లి నియోజకవర్గస్థాయిలో జరిగే ఈటెన్నీస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఆసక్తిగల వారు ఈనెల 8వతేదీ 6గంటల వరకు తమ ఎంట్రీలను నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎంట్రీఫీజు రూ.300 చెల్లించాలని అలాగే ఎవరికిట్ వారే తెచ్చుకోవాలని, క్రీడాకారుల 15 మంది పేర్లు, ఆధార్‌జిరాక్స్ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. ప్రథమ బహుమతి రూ.10,116 వేలు, రెండవ బహుమతి రూ.5,116 వేలు, మూడవ బహుమతి, మూడవ బహుమతి రూ.3,116 వేలు, నాల్గవ బహుమతి రూ.2,116 వేలు అందజేస్తారని తెలిపారు. ప్రతి మ్యాచ్‌కు మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ ఇస్తామని తెలిపారు. వివరాలకు 9603292420, 8184840474 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

నందిగంలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

మండలంలోని నందిగం గ్రామంలో డిగ్రీ విద్యార్థులతో చేపట్టిన ఎన్ఎస్‌పి శిబిరం కొనసాగుతుంది. శనివారం గ్రామంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎయిడ్స్ నిర్మూలనపై గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్ అంబటి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామస్థులు ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఎయిడ్స్‌కు మందులేదని నివారణ ఒక్కటే మార్గమని గ్రామస్థులకు వివరించారు. కార్యక్రమంలో జడ్‌పిహైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.సోమనాథ్, ఏజికెఎం కళాశాల మాజీ ప్రిన్సిపల్ ఎంవిఎల్ నరసింహరావు, డాక్టర్ శ్యామ్ కుమార్, నందిగం పిఇటి లాతు పిచ్చయ్య, సర్పంచ్ చెంబేటి శివనాగమల్లేశ్వరి బొల్లయ్య, మాజీ యార్డుచైర్మన్ ఆళ్ల సాంబయ్య, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

విద్యార్థులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

విద్యార్థులు ఉత్తమ ఎంటర్ ప్రెన్యూగా ఎదగాలని ఇఎస్‌డిఎ వైస్ ప్రసిడెంట్ వికాసింగ్ అన్నారు. మండలంలోని కంటెపూడి స్కిల్డ్ డవలప్‌మెంట్ సెంటర్‌లో ఎంటర్‌ప్రెన్యూ డవలప్‌మెంట్ సెల్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. హెచ్‌డిఎఫ్‌సి బ్రాంచ్ మేనేజర్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కొత్త తరహాలో ఆలోచించి కేవలం ఉద్యోగాలకే కాక మరొకరికి ఉద్యోగం ఇచ్చేస్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమణారెడ్డి పాల్గొన్నారు.

దుర్గి పిహెచ్‌సిని సందర్శించిన డిఎంహెచ్‌ఓ

ప్రజాశక్తి - దుర్గి

దుర్గి పిహెచ్‌సిపై ఫిర్యాదులు రావటంతో శనివారం డిఎంహెచ్ఓ యాస్మిన్ స్థానిక పిహెచ్‌సిని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. సిబ్బంది వివరాలు ప్రతి రోజూ ఓపిని గురించి అడిగి తెలుసుకున్నారు. పిహెచ్‌సిలో కుటుంబ నియంత్రణ విషయాలను గురించి చర్చించింది. మందుల కొరత విషయం పై సిబ్బందిని అడిగి తెలుసుకుంది. గతంలో దుర్గి పిహెచ్‌సికి మంచి అవార్డులు వచ్చేవని, ప్రస్తుతం రాకపోవటానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పిహెచ్‌సి సిబ్బంది నాగరత్నమ్మ ఉన్నారు.





పోటీల్లో పాల్గొన్న రెజ్లర్లు

రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా రెజ్లింగ్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి-కార్పొరేషన్

స్థానిక బిఆర్ స్టేడియంలో శనివారం జూనియర్ రెజ్లింగ్ ఎంపికలు నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు 10-12 తేదీల్లో ప్రకాశం జిల్లాలోని టంగుటూరు ఇండోర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు పి.రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపికలకు జిల్లా వ్యాప్తంగా 55 మంది విద్యార్థులు హాజరయ్యారని, 17 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు వారికి వారి బరువు ఆధారంగా పోటీలు జరిగాయని తెలిపారు. కార్యక్రమంలో డిఎస్‌డిఓ మహేష్‌బాబు, బి.నరసింహారావు, ఎం.ప్రభాకరరావు, సుభాని, జాఫర్, దీప్తి, హనుమాన్, జి.సాయిరాం పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

ఫ్రీ స్టైల్ బాలుర విభాగం : ఎం.హరీష్‌తేజ, పి.సత్యంరాజు, సిహెచ్.ప్రసన్నమణికుమార్, ఎస్‌కె.నూర్ రబ్బాని, పి.నాగవెంకటేశ్వర్లు, పి.మల్లికార్జునరావు, ఎం.సాయిప్రకాష్, వి.సాయిఫణిచారి

గ్రీకోరోమిన్ బాలుర విభాగం

ఎస్.జగదీష్, పి.కార్తీక్, డి.లీలాఉమామహేశ్వరరావు, టి.భార్గవరెడ్డి

ఫ్రీ స్టైల్ బాలికల విభాగం : డివి.నాగలక్ష్మి, వై.అనూష, ఎస్‌కె.హసీనా



మాట్లాడుతున్న సుభాష్ పాలేకర్

నీటిని వృథా చేయడం సామాజిక నేరం

శిక్షణ తరగతుల్లో సుభాష్ పాలేకర్

ప్రజాశక్తి - గుంటూరు సిటీ ప్రతినిధి

వంద శాతం నీటిలో అరవై శాతం నీరు ఆవిరి అవుతుందని, మిగిలిన నీటిని జాగ్రత్తగా వాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని, ఈ నీటిని వృథా చేయటం సామాజిక నేరంగా పరిగణించాలని సుభాష్ పాలేకర్ తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా ఉన్న బైబిల్ మిషన్ ప్రాంగణంలో గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం రైతు శిక్షణా కార్యక్రమం శనివారం కూడా కొనసాగింది. సుభాష్ పాలేకర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ సేద్యంతో కష్ట ఆచ్ఛాదన చేసి 90శాతం నీటిని, విద్యుత్‌ను పొదుపు చేయవచ్చన్నారు. మూడో ప్రపంచ యుద్ధం వస్తే గనుక అది నీటి కొరత వల్లే వచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. నీటిని ఆదాచేయటమంటే విద్యుత్‌ను కూడా ఆదాచేసినట్లవుతుందన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయం, సహకార శాఖల ప్రత్యేక సలహాదారు తల్లం విజయ్‌కుమార్, ఏపి వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ ఎం.హరిజవహర్‌లాల్, సంయుక్త వ్యవసాయ సంచాలకులు ఎం.విజయభారతి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఆఫ్ ఫార్మసీ పట్టభద్రులకు ఉద్యోగాలు కల్పించాలి

కలెక్టరేట్ వద్ద ధర్నాలో ఫార్మసీ పట్టభద్రుల అసోసియేషన్ నాయకులు

ప్రజాశక్తి-కార్పొరేషన్

రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్ ఆఫ్ ఫార్మసీ చదివిన విద్యార్థులు నాలుగు వేలమందికి పైగా నిరుద్యోగులు ఉన్నారని, వారికి తక్షణం ప్రభుత్వ వైద్యశాలల్లో క్లినికల్ ఫార్మసిస్టులగా ఉద్యోగాలు కల్పించాలని డాక్టర్ ఆఫ్ ఫార్మసీ అసోసియేషన్ జిల్లా నాయకులు డాక్టర్ పి.సౌజన్య, గౌతమ్‌కుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్ర అసోసియేషన్ పిలుపులో భాగంగా శనివారం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఫార్మసీ పట్టభద్రులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సౌజన్య, గౌతమ్‌కుమార్‌లు మాట్లాడుతూ 6 సంవత్సరాల ఫార్మసీ విద్యను పూర్తి చేసుకున్న డాక్టర్లు వేలాది మంది నిరుద్యోగులుగా ఎలాంటి ఉపాధి లేకుండా ఉన్నారన్నారు. లక్షలు ఖర్చు పెట్టి డాక్టర్ ఆఫ్ ఫార్మసీ చదివిన విద్యార్థులు అనేక పర్యాయాలు ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లిన పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు.



కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఫార్మసీ పట్టభద్రులు

ఇప్పటికైనా ముఖ్యమంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి స్పందించి తమ సమస్యలు పరిష్కరించి ప్రభుత్వ వైద్యశాలల్లో క్లినికల్ ఫార్మసిస్టులుగా నియమించాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్, డిఎం అండ్ హెచ్‌ఓకి అందించారు. కార్యక్రమంలో డాక్టర్లు కమల్‌తేజ, దివ్య, పి.మాధురి, ఆర్.మౌనిక, మహ్మద్ గౌస్యా, బిఎన్.ప్రసాద్, అబ్దుల్‌షుకూర్, సాయి చరణ్, గోపి చంద్, కార్తిక్ పాల్గొన్నారు.

వివాదాలతో సమయం, డబ్బు వృథా



మాట్లాడుతున్న న్యాయమూర్తి ఎల్.తేజోవతి

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

రాష్ట్రన్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సంచార లోక్ అదాలత్ వ్యాన్ ద్వారా గత మూడు రోజులుగా జిల్లాలోని వివిధ గ్రామాలకు వెళ్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ద్వారా ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం వెనిగళ్లలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎల్.తేజోవతి హాజరై మాట్లాడుతూ ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే మోసానికి గురికారని చెప్పారు. పేదలు, మహిళలు అర్హత కలిగిన వారి కోసం న్యాయసేవాధికార సంస్థ ఎల్ల వేళ వారికి సహాయ, సహకారాలు అందిస్తుందన్నారు. చిన్నచిన్న వివాదాలకే కోర్టులకు వెళ్లి ధనాన్ని, కాలాన్ని వృథా చేయకుండా ముందుగా న్యాయసేవాధికార సంస్థ వద్దకు వచ్చి ఒక అర్జీ దాఖలు చేసుకుంటే ఇరుపక్షాల వారిని పిలిచి సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. తల్లిదండ్రులకు గల ఆస్తిలో ఆడపిల్లలు కూడా హక్కుదారులేనన్నారు. జనన, మరణ నమోదు, బాల్య వివాహాలు, వినియోగదారుల చట్టం, మానవహక్కులు, ప్రాథమిక హక్కులు, బాల కార్మిక వ్యవస్థ నిషేధం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గురించి వివరించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరై వారికున్న వివిధ సమస్యలపై న్యాయమూర్తిని అడిగి వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కొన్ని సమస్యలు అక్కడే ఉన్న డిప్యూటీ తహశీల్దార్, విఆర్ఓ, గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్వారా గ్రామప్రజలు లేవనెత్తిన సమస్యలకు వారితో సమాధానాలు చెప్పించారు. న్యాయసేవాధికార సంస్థ మొబైల్ వ్యాన్ గ్రామంలోకి రావడంతో ప్రజలు దాన్ని ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో ఆరో అదనపు జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కట్టా కాళిదాసు, న్యాయవాది ఇళ్ల మధుబాబు, ఇన్‌ఛార్జి తహశీల్దార్ శ్రీనివాసరావు, వెనిగళ్ల సర్పంచ్ కె.తులసీబాయి, పంచాయతీ కార్యదర్శి వి.రవి, పిఎల్‌వి ఎస్‌కె రఫీ, గ్రామప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వావిలాల సత్యం

'వావిలాల' ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-కార్పొరేషన్

ఆంధ్రప్రదేశ్ యువతకు ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగాలు కల్పించాలనే సంకల్పంతో వావిలాల సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉద్యోగాలకు ముఖాముఖి పరీక్షలు నిర్వహించామని సంస్థ అధ్యక్షులు వావిలాల సత్యం తెలిపారు. కార్యక్రమంలో హెటిరో డ్రగ్స్, స్కీమాక్స్ టెక్నాలజీస్ సంస్థలు ఇంటర్వ్యూలు నిర్వహించాయన్నారు. ఈ సందర్భంగా వావిలాల సత్యం మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటర్వ్యూలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ కోశాధికారి వావిలాల గౌతమ్, సంయుక్త కార్యదర్శి మన్నవ సోడేకర్, సత్తెనపల్లి నియోజకవర్గ వావిలాల సంస్థ కో-ఆర్డినేటర్ కొత్త రామకష్ణ పాల్గొన్నారు. ఉద్యోగాలకు 250 మంది ఔత్సాహికులు పాల్గొనగా 23 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

తప్పుల తడకగా రేషన్‌కార్డులు

వాపోతున్న లబ్ధిదారులు

ప్రజాశక్తి - గుంటూరు సిటీ ప్రతినిధి

సమాజంలో ధనవంతులు కూడా పేదలతో సమానంగా ప్రభుత్వ సబ్సిడీలను దర్జాగా అనుభవిస్తున్నారని, వీరంతా స్వచ్ఛందంగా సబ్సిడీలను వదులుకోవాలని, అప్పుడే పేదప్రజలకు మరింత మేలు చేయగలుగుతామని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. నగరంలోని పండరిపురంలోని పోస్టల్‌కాలనీ, 37వ డివిజన్‌లో ఐదో విడత జన్మభూమి మావూరు కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నగర శివారులో 200 ఎకరాలను సేకరించి నాలుగువేల ఇళ్లను నిర్మించి గృహప్రవేశాలను త్వరలో చేయిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నగర టిడిపి అధ్యక్షుడు చందు సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి ముత్తినేని రాజేష్, 37వ డివిజన్ అధ్యక్షుడు వజ్జా సూర్యం, తెలుగు మహిళా నాయకురాలు లంకా మాధవి, జన్మభూమి స్పెషల్ ఆఫీసర్ కృష్ణచైతన్య, నోడల్ ఆఫీసర్ చక్రపాణి, ఇతర అధికారులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

తప్పుల తడకగా రేషన్ కార్డులు జారీ

జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా మంజూరైన రేషన్‌కార్డులు, వృద్ధాప్య పింఛన్లు, ధ్రువీకరణ పత్రాలు తప్పుల తడకగా ఉండడంతో వీటిని అందుకుంటున్న వారు అవాక్కవుతున్నారు. అధికారుల చిత్తశుద్ధిలేమి స్పష్టంగా కనిపిస్తుంది. అర్హులైన వారు రేషన్‌కార్డులు, పింఛన్లను అందుకోవటానికి ఐదు జన్మభూమి కార్యక్రమాలు దాకా వేచిచూడాల్సి వచ్చింది. ఇప్పుడు అందజేస్తున్న రేషన్‌కార్డులు, పింఛన్లలోని తప్పులను సరిదిద్దుకునేందుకు ఎన్ని జన్మభూమి కార్యక్రమాలకు హాజరుకావాల్సి వస్తుందోనని లబ్ధిదారులు వాపోతున్నారు. 37వ డివిజన్‌లో మంజూరైన రేషన్ కార్డుల్లో ఒక కుటుంబానికి చెందిన నలుగురితో కూడిన ఫోటోను ముద్రించారు. పేర్ల దగ్గర మాత్రం ముగ్గురి పేర్లు మాత్రమే ఉన్నాయి.

ప్రజాశక్తి-కార్పొరేషన్

స్థానికంగా నెలకొన్న సమస్యలను అధికారులే ప్రజల వద్దకు వచ్చి పరిష్కరించడానికే జన్మభూమి కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని జెడ్‌పి ఛైర్‌పర్సన్ షేక్ జానిమూన్ తెలిపారు. శనివారం గుంటూరు నగరంలోని 21,25,37,5,47,57 వార్డుల్లో జన్మభూమి-మా ఊరు సభలు నిర్వహించారు. 57 వార్డులో నిర్వహించిన సభలో పాల్గొన్న జానిమూన్ మాట్లాడుతూ రేషన్ కార్డులు, పింఛన్‌లు ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్నాయని వాటిని పరిష్కరించడానికి జన్మభూమి ఉపయోగపడుతుందని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉండటానికి ముఖ్యమంత్రి నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. పత్తిపాడు ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల అభ్యున్నతికి ప్రభుత్వం అవిశ్రాంతంగా పాటుపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మోదుగుల, కమిషనర్ చల్లా అనురాధ, తూర్పు నియోజకవర్గ ప్రత్యేక అధికారి సిఎల్.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్‌పి ఛైర్‌పర్సన్ జానిమూన్

విజయం కోసం జీవితాంతం పోరాడాలి

విజ్ఞాన్ మహోత్సవ్-2018 ముగింపు సభలో కరణం మల్లేశ్వరి



మల్లీశ్వరిని సన్మానిస్తున్న శ్రీకృష్ణదేవరాయలు, తదితరులు

ప్రజాశక్తి-పొన్నూరు

విజయం అనేది రాత్రికి రాత్రి వచ్చేది కాదనీ, జీవితాంతం పోరాడుతూనే ఉండాలని ఒలంపిక్ పతక విజేత కరణం మల్లీశ్వరీ అన్నారు. శనివారం రాత్రి చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి గ్రామంలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో 'విజ్ఞాన్ మహోత్సవం-2018' ముగింపు సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తాను ఒలంపిక్ పతకం సాధించేందుకు రోజుకు 12 గంటలకు పైగా ఇనుముతో పోరాటం చేశానని గుర్తుచేసుకున్నారు. తన జీవితంలో థియేటర్‌లో సినిమా చూడలేదన్నారు. రెస్టారెంట్ ఫుడ్ కూడా తినలేదని తెలిపారు. త్యాగం చేస్తేనే విజయం సాధించగలమన్నారు. ఓటమిని అంగీకరించి ముందుకు వెళితే తప్పక గెలుస్తారని చెప్పారు. 8నుంచి 20 సంవత్సరాల మధ్య విద్యార్థులకు మంచి అవకాశం ఉందన్నారు ఆటలకు దూరం కావటంతోనే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆటలాడటం మొదలుపెట్టండి. మీలోని ప్రతిభ మీకే తెలుస్తుందన్నారు. నూరుశాతం సరైన నిర్ణయం తీసుకునే ప్రతిభ, ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. ఈ రోజునుంచి అమ్మాయిలు బెదరకూడదు, బయపడకూడదని సూచించారు. ఆంధ్ర అమ్మాయిలు మానశికంగా, శారీరకంగా శక్తివంతంగా ఉంటారని చెప్పారు. పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ రంగంలోకి రావాలనుకుంటున్నవారు తనని సంప్రదించవచ్చన్నారు. తన వంతు సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. అమ్మాయిలంతా గ్రౌండ్‌లో ఆడుతున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విజ్ఞన్ విశ్వవిద్యాలయ యాజమాన్యం ఆమెను ఘనంగా సన్మానించారు. వాలీబాల్, బాస్కెట్‌బాల్, త్రో బాల్, టెన్నికాయిట్, కబడ్డీతో పాటు ఇన్‌డోర్ గేమ్స్ చెస్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్, అథెలటిక్స్‌లో విజేతలైన క్రీడాకారులకు ఆమె ట్రోఫీలు, మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ విసి డాక్టర్ యంవైఎస్ ప్రసాద్, రామమూర్తినాయుడు, కృష్ణదేవరాయ, తదితరులు మాట్లాడారు.



క్యాలెండర్‌ని ఆవిష్కరిస్తున్న జెసి చైర్మన్ వై.నేతాజి, నాయకులు

కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ జెసి క్యాలెండర్ ఆవిష్కరణ

కార్పొరేషన్ : జెఏసి ఆఫ్ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్, టీచర్స్ అండ్ వర్కర్స్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ని శనివారం స్థానిక పాతగుంటూరులోని సిఐటియు కార్యాలయంలో జెఏసి చైర్మన్ వై.నేతాజి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతాజి మాట్లాడుతూ జెఏసి ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులు నిర్వహించిన ఉద్యమాలు, కార్యక్రమాల ఫొటోలతో ఆకర్షణీయమైన క్యాలెండర్‌ని రూపొందించారన్నారు. భవిష్యత్‌లో కార్మికుల సంక్షేమం కోసం మరింతగా ఉద్యమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జెఏసి జిల్లా కార్యదర్శి బి.ముత్యాలరావు, నాయకులు జె.రాజశేఖర్, కె.రాంబాబు, జాన్‌బాబు, నాగరాజు, భాషా పాల్గొన్నారు.

యువతలో నైపుణ్యం అమోఘం

దేశ భవిష్యత్ యువతపైనే

ఆర్‌విఆర్ అండ్ జెసి యూత్‌ఫెస్ట్ ముగింపులో డాక్టర్ కొండబోలు

ప్రజాశక్తి-కార్పొరేషన్

నేటి యువతలో అమోఘమైన నైపుణ్యం ఉందని దేశభవిష్యత్ వీరిపై ఉన్నతంగా ఉంటుందని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య అన్నారు. శనివారం యూత్‌ఫెస్ట్-2018 ముగింపు సభ కళాశాలలో జరిగింది. ఈ సందర్భంగా బసవపున్నయ్య మాట్లాడుతూ రెండు రోజులుగా కళాశాలలో జరుగుతున్న యూత్‌ఫెస్ట్‌లో పాల్గొన్న అనేక మంది విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు వారి ఆలోచన ప్రమాణాలను తెలిపాయన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కోటా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అనేక ఇంజినీరింగ్ కళాశాలల నుండి హాజరైన విద్యార్థులు విభాగాల వారీగా క్రీడలు,



మెహంది పోటీలో పాల్గొన్న విద్యార్థినులు

నమూనాలలో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. మొదటి రోజు సివిల్ కార్నివాల్, చెక్, సిస్సోరి, ఆరిస్టి, ఎలక్ట్రిక్ తరంగ్, మెక్‌మంత్ర రెండో రోజు పెన్సిల్ షేడింగ్, స్కిట్, క్లాసికల్ సోలో, గ్రూప్ డ్యాన్స్, రంగోళి, మైమ్, వెస్ట్రన్ డ్యాన్స్, మెహంది, షార్ట్‌ఫిలిం, ఫేస్ పెయింటింగ్ వంటి వివిధ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి డాక్టర్ మద్దినేని గోపాలకృష్ణ, డైరెక్టర్లు డాక్టర్ బి.రవీంద్ర, డాక్టర్ ఎ.సుధాకర్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్‌వి. శ్రీనివాసరావు, స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.గౌరిశంకర్ పాల్గొన్నారు.

సబ్‌ప్లాన్ అమలుచేస్తేనే దళిత, గిరిజనుల అభ్యున్నతి

ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్

ప్రజశక్తి - గుంటూరు సిటీ ప్రతినిధి

సబ్‌ప్లాన్ చట్టం స్ఫూర్తితో బడ్జెట్‌ను ఖర్చు చేస్తేనే దళిత,గిరిజనుల అభ్యున్నతి సాధ్యమని ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. శనివారం నగరంలో బ్రాడీపేటలోని మహిమాగార్డెన్స్‌లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. తొలుత డాక్టరు బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ దళిత, గిరిజనులలో కనీస అవసరాలు, అభ్యున్నతి కోసం కేటాయించిన నిధులు సక్రమంగా ఖర్చుచేయకపోవడం చాలా విచారకరమన్నారు. ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. దళిత మానవ హక్కుల ప్రచారకర్త జాతీయ కన్వీనర్ పాల్‌దివాకర్ మాట్లాడుతూ బడ్జెట్‌లో వాటాను దళిత, గిరిజనుల హక్కు అమలుకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఉన్నత విద్యకోసం కేటాయించిన వేలాది కోట్ల రూపాయలు సరైన ప్రణాళికలు లేకపోవటంతో మురిగిపోతున్నాయన్నారు. దళిత, గిరిజన నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో వెళ్లి ప్రజల ప్రాధాన్యతలకనుగుణంగా పథకాలు, కార్యక్రమాలు రూపొందించి వాటిని ప్రభుత్వం ముందుంచాలని కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కార్యదర్శి అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ సబ్‌ప్లాన్ చట్టం కింద కేటాయించిన నిధులు తగిన విధంగా ఖర్చుచేసేవిధంగా ప్రభుత్వం



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్

తగుచర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. గత మూడేళ్లుగా సబ్‌ప్లాన్ కింద కేటాయించి, ఖర్చు పెట్టిన నిధులు వినియోగంపై చట్టప్రకారం సామాజిక తనిఖీ నిర్వహించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ డెవలప్‌మెంట్ విజన్ డాక్యుమెంట్, ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టంగా మార్చాలని, సబ్‌ప్లాన్ నిధులను దళిత, గిరిజనుల కోసమే ఖర్చుచేయాలని, సబ్‌ప్లాన్ నిధులను నేరుగా ఎస్సీ, ఎస్టీ నోడల్ ఏజెన్సీలకే ఇవ్వాలని తదితర ప్రతిపాదనలను ఆమోదించారు. కార్యక్రమంలో ప్రజా పర్యవేక్షణా కమిటి రాష్ట్ర కన్వీనర్ బోస్, ఎపి వ్యవసాయ వృత్తిదారులు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బాలు, రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కన్వీనర్ భానుజ, డిబిఎస్ కార్యదర్శి చిట్టిబాబు, దళిత బడ్జెట్ వార్ ప్రతినిధులు సింగవరపు జ్యోతి దార్ల కోటేశ్వరరావు, జామి రమాదేవి పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రత్యూషకుమారి

లిటిల్ స్టెప్స్ స్కూల్లో పేరేంట్స్ ఫన్‌డే

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

పిల్లలను కేవలం యాంత్రికంగా కాకుండా ఆటపాటల్లో పాల్గొనేటట్లు చేసి విద్యాబోధన చేస్తే వారిలో చురుకుదనం, చైతన్యం పెరుగుతుందని నాలుగో అదనపు జూనియర్ సివిల్ జడ్జి, ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ ఫర్ జువైనల్ జస్టిస్ బోర్డు న్యాయమూర్తి కె.ప్రత్యూషకుమారి వివరించారు. సంక్రాంతిని పురస్కరించుకుని నగరంలోని లిటిల్‌స్టెప్స్ ప్రీస్కూల్ నిర్వహించిన పేరెంట్స్ ఫన్‌డే ఫెస్ట్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. కొన్ని కార్పొరేట్ పాఠశాలల్లో చిన్నారులు ఆడుకునేందుకు ప్రత్యేకమైన ఆటస్థలాలు లేకపోవడం బాధకరమన్నారు. చదువుతో పాటు ఆటపాటల్లో కూడా చిన్నారులను భాగస్వాములను చేయడం ద్వారా వారికి చదువులపై ఉండే భయం తొలగిపోతుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో లెమన్‌స్పూన్, తదితర పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ షాజహన్, చిన్నారుల తల్లులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఆటలపోటీల్లో గెలుపొందిన చిన్నారులకు, వారి తల్లులకు బహుమతులు ప్రదానం చేశారు.



మాట్లాడుతున్న సినీ నటులు జనార్ధనరావు

పూర్వ విద్యార్థులే తరగని ఆస్తి

సీని నటులు జనార్ధనరావు

ప్రజాశక్తి-కార్పొరేషన్

విద్యాసంస్థలకు పూర్వ విద్యార్థులే తరగని ఆస్తి అని ప్రముఖ సీని హాస్య నటులు జనార్ధనరావు తెలిపారు. శనివారం పుల్లడిగుంటలోని మలినేని ఇంజినీరింగ్ కాలేజిలో కాలేజి ఉపాధ్యక్షులు డాక్టర్ మలినేని పెరుమాళ్లు అధ్యక్షతన పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన జనార్ధనరావు మాట్లాడుతూ ప్రపంచంలో ఇతర దేశాలతో పోలిస్తే యువకులు అధిక సంఖ్యలో మన దేశంలోనే ఉన్నారని, యువశక్తిని సద్వినియోగం చేసుకుంటేనే దేశం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందన్నారు. నేటి యువత కూడా క్రమశిక్షణతో విద్యని అభ్యసించి ఉన్నత స్థానంను పొంది తాము చదివిన కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు తేవాలని సూచించారు. విశిష్ట అతిథిగా హాజరైన డిఎస్‌పి గోలి లక్ష్మయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో సమయాన్ని సద్వినియోగం చేసుకున్న వారే ఉత్తమంగా రాణించారని తెలిపారు. ప్రతి వ్యక్తిలో తోటి వారికి అవకాశం ఉన్నమేరకు తోడ్పాటునందించే సేవా గుణం ఉండాలన్నారు. పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులకు మార్గనిర్దేశకులుగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ పాటిబండ్ల నాగేశ్వరరావు, అకడమిక్ సలహాదారు ప్రొఫెసర్ జంపని కిషోర్‌బాబు, కార్యక్రమ సమన్వయకర్త ముమ్మారెడ్డి కృష్ణచైతన్య పాల్గొన్నారు.





బుక్‌స్టాల్‌లో పుస్తకాలను పరిశీలిస్తున్న యువత

పుస్తక మహోత్సవ్‌లో నేడు...

పుస్తక ప్రదర్శనలో ఆదివారం సాయంత్రం జరిగే కార్యక్రమాల వివరాలు.

- మధ్యాహ్నం 3 గంటలకు పుస్తక మహోత్సవ్ ప్రాంగణంలోని సి.వి. సాహిత్య వేదికపై నవల - విమర్శ సాహిత్య కార్యక్రమం.
- సాయంత్రం 6 గంటలకు సి.వి. సాహిత్య వేదికపై దేవీప్రసాద్ చటోపాద్యాయ శత జయంతి సభ.
- సాయంత్రం 7 గంటలకు ప్రజాశక్తి బుక్‌హౌస్ వారి పుస్తకాల ఆవిష్కరణ.
- రాత్రి 8 గంటలకు పుస్తక మహోత్సవ్‌లోని సి.వి. సాహిత్య వేదికపై యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పుస్తకాల ఆవిష్కరణ.
- సాయంత్రం 6 గంటలకు అబ్దుల్ కలామ్ ప్రతిభా వేతికపై నన్ను ప్రభావితం చేసిన పుస్తకం అనే అంశంపై సదస్సు.

'తెలుగు పెద్దలు' పుస్తకానికి ఆదరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

స్వరాజ్య మైదానంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలో మల్లాది వారి తెలుగు పెద్దలు పుస్తకం పలువురు ప్రముఖులతో పాటు యువతీ, యువకులను ఆకర్షిస్తోంది. తెలుగు పెద్దల పుస్తకంలో సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు డాక్టర్ మల్లాది కృష్ణానంద్ మన అధ్యాత్మికతకు, సాహిత్యానికి, సంస్కృతి, సంప్రదాయాలకు, రాజకీయ వారసత్వానికి పేరెన్నికగన్న 41 మంది తెలుగు ప్రముఖుల జీవితాలను ఆవిష్కరించారు. నాటి నుంచి నేటి తరం వరకు గల తెలుగు ప్రముఖుల జీవిత విశేషాలను సవివరంగా ప్రస్తుత తరాల వారికి ఈ పుస్తకం ద్వారా అందించడం జరిగింది. తెలుగు భాషలో ఇలాంటి పుస్తకాలు రావడం చాలా అరుదుగా భావించొచ్చు. 2012లో డాక్టర్ మల్లాది కృష్ణానంద్ తన తొలి రచన మన తెలుగు పెద్దలులో 125 మంది తెలుగు ప్రముఖుల వ్యవహారశైలి, వారి సంస్కృతి, సంప్రదాయాల పట్ల అనుసరించిన పద్ధతులను అక్షర రూపంలో మలిచి తెలుగు ప్రజలకు అందించారు. తన రెండో రచన చరితార్థులు తెలుగు పెద్దలు పుస్తకంలో 116 మంది తెలుగు ప్రముఖుల విశేషాలను అందించారు. స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్ర్యం తరువాత ఉన్న రాజకీయ నాయకులు, ఆధ్యాత్మిక గురువులు, సాహితీవేత్తలు, శాస్త్రవేత్తలు, జర్నలిస్టులు తదితరుల గురించి సోదాహరంగా ఇందులో వివరించడం జరిగింది. రచయిత అభిప్రాయంలో తెలుగు పెద్దలు పుస్తకంతో తెలుగు భాషలో మన తెలుగువారి గురించి రాయడం చాలా ఆత్మసంతృప్తినిచ్చిందని, భవిష్యత్ తరాలకు మన నాయకుల గొప్పతనాన్ని అందించడానికి ఇలాంటి ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఇప్పటి వరకు ఇలాంటి పుస్తకాలు ఇంగ్లీష్, హిందీ మాధ్యమాలలోనే లభ్యమయ్యేవని, తెలుగులో మన తెలుగు పెద్దలు రచనతో ఆ గ్యాప్‌ను పూరించడం జరిగిందని తెలిపారు. అనాటి వ్యక్తుల జీవిత విశేషాలు తెలుసుకోవడం వల్ల నేటి తరం వారి స్పూర్తితో ముందుకు వెళ్లడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు. వివిధ పోటీ పరీక్షలకు చదువుకునే అభ్యర్థులకు తెలుగు పెద్దల పుస్తకం చాలా ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ రెండో రచన చేయడంలో ఈ చిన్న ప్రయత్నం తెలుగు ప్రముఖుల జీవిత విశేషాలను తెలుగు వారికి అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు.



చాగంటి కోటేశ్వరరావు పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని స్వరాజ్య మైదాన్‌లో జరుగుతున్న పుస్తక మహోత్సవ్‌లో భాగంగా శనివారం సాయంత్రం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు రచించిన శ్రీ లలితా సహస్రనామ స్తోత్రం పుస్తకావిష్కరణ జరిగింది. పుస్తకాని శాసన సభ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆవష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను పెంచుకోవాలన్నారు. ప్రజలకు మనసు ప్రశాంతంగా ఉండేందుకు చాగంటి కోటేశ్వరరావు అనేక రచనలు పుస్తకాల ద్వారా అందిస్తున్నారని తెలిపారు. అనంతరం చాగంటి సోమయాజుల ప్రవచనాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమెస్కో బుక్ సెంటర్ అధినేత విజయకుమార్, పులువురు ప్రముఖులు పాల్గొన్నారు.



ప్రదర్శనలో ఉన్న పుస్తకాలు

వేదగిరి సాహిత్యసేవ అభినందనీయం

అజోవిభో కందాళం సాహితి సమాలోచనలో సాహితీవేత్తలు

ప్రజాశక్తి-కార్పొరేషన్

ఆంధ్రప్రదేశ్‌లో పలువురు రచయితలు, సాహిత్యవేత్తలతో వేదగిరి రాంబాబు నిత్యం సాహిత్యగోష్టులు నిర్వహిస్తూ విశిష్ట సాహిత్య సేవ చేస్తున్నాడని పలువురు సాహితీవేత్తలు తెలిపారు. అజోవిభోకందాళం ఫౌండేషన్, సంస్కృతి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర విజ్ఞానమందిరంలో జరుగుతున్న సాహిత్య సమారోహంలో శనివారం డాక్టర్ వేదగిరి రాంబాబు సాహిత్య కృషిపై సమాలోచన సదస్సును ఉదయం నిర్వహించారు. సాహితీవేత్త సుధామ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సామల రమేష్ బాబు మాట్లాడుతూ రాంబాబు నిత్యం సాహిత్యంతో మమేకమై ఉండే వ్యక్తి అని, తెలుగు సాహిత్యాన్ని దశదిశలా విస్తరించడానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. సాహితీవేత్త సింగమనేని నారాయణ మాట్లాడుతూ రాంబాబు చేసిన రచనలు సామాన్యుల జీవితాలను కళ్లకు కట్టేలా ఉంటాయని తెలిపారు. అనంతరం డాక్టర్ తాడికొండ శివకుమారశర్మ రచించిన అదృశ్య హస్తపు అస్పృశ్య స్పర్శ నవలను, స్వల్పజ్ఞుడు కథల సంపుటిని ఆవిష్కరించారు. సాయంత్రం గంగోత్రి సాయి దర్శకత్వం వహించిన తాడేపల్లి అరవింద ఆర్ట్స్ వారు 'మధుపర్కాలు' నాటకాన్ని ప్రదర్శించారు. రసధ్వని గ్రామీణ సాంస్కృతిక సేవా సమితి, పొగిరి వారి 'ధారపాలెం మెజార్టీ', తెలుగు కళాసమితి, విశాఖపట్టణం వారి 'కుక్కపిల్ల', గంగోత్రి పెదకాకాని వారి 'పచ్చచంద్రుడు' నాటకాలను ప్రదర్శించారు. చివరిగా నాటకరంగంలో సీనియర్ నటులు నాసరయ్యకు రంగస్థల సేవామూర్తి జీవితకాల సాధన పురస్కారం అందించారు. కార్యక్రమంలో సింగమనేని నారాయణ, శారదా అశోకవర్ధన్, సింహప్రసాద్, కాటూరి రవీంద్ర త్రివిక్రమ్, రావులపాటి సీతారామారావు, డాక్టర్ కెబి.లక్ష్మీ డాక్టర్ తాడికొండ శివకుమార్‌శర్మ, అప్పాజ్యోసుల సత్యనారాయణ, ఎస్.బాలచందర్ పాల్గొన్నారు.



మధుపర్కాలు నాటకంలోని ఒక సన్నివేశం



అదృశ్య హస్తం పుస్తకావిష్కరణ చేస్తున్న ఆచార్య అప్పాజ్యోసుల, సాహితీవేత్తలు